www.aryadvi.com
తెలుగు దినపత్రిక
News Daily

# ఆర్యాద్వి

గురువారం
15-10-2026
అక్షర సత్యం - ప్రజా సాక్ష్యం
సంపుటి (VOLUME) : 1 సంచిక (ISSUE): 1
పేజీలు : 8
వెల : 1/-
Simultaneously Published from: Hyderabad | Vijayawada | Visakhapatnam




మీరే విలేకరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

## ఢిల్లీలో అక్టోబర్ 16న ‘తిరంగా’ నిరసన..

### కొత్త ఆందోళనకు అభిజీత్ దీప్కే పిలుపు

- సాయంత్రం 5 గంటలకు సెంట్రల్ పార్క్‌లో కార్యక్రమం
- నిరసనకు ‘లెహ్రా దో తిరంగా’ పేరు
- సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాల అరెస్టుకు నిరసనగా కార్యక్రమం
- అజింక్య షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల
- స్థానికంగా తిరంగా మార్చ్‌లు నిర్వహించాలని దీప్కే పిలుపు



తమ పార్టీ సహ కన్వీనర్లు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 16న ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో త్రివర్ణ పతాక

- మిగతా 2లో



## జర్మనీలో ఘోర అగ్నిప్రమాదం.. ముగ్గురు భారతీయుల సజీవ దహనం

- జర్మనీలోని బోచుమ్ నగరంలో ఘోర అగ్నిప్రమాదం
- ఘటనలో ముగ్గురు భారతీయులు మృతి
- మృతుల్లో ఇద్దరు యువతులు, ఒక యువకుడు
- ఐదుగురికి గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- హత్య అనుమానంతో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు

జర్మనీలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. బోచుమ్ నగరంలోని

- మిగతా 2లో

## పాక్ సహా 31 దేశాల పైలట్లపై ‘ఎయిర్ ఫ్రాన్స్’ నిషేధం

- ఇజ్రాయెల్ వెళ్లే విమానాల్లో 31 దేశాల సిబ్బందిపై నిషేధం
- ఇజ్రాయెల్ నిబంధనలను పాటిస్తున్నట్లు ప్రకటించిన ఎయిర్ ఫ్రాన్స్
- ఫ్లైదుబాయ్ విమానం హైజాక్ యత్నం తర్వాత కఠిన నిర్ణయం
- ఈ నిర్ణయం ఫ్రెంచ్ ఉపాధి చట్టాలకు విరుద్ధమంటూ ఆందోళనలు

2లో






## భారత్ ఎదుగుదలను మేమే పరిమితం చేసుకోలేం

భారత్‌ను ‘మధ్యస్థాయి శక్తి’ అని పిలవడం సరికాదని, ఆ నిర్వచనంతో దేశాన్ని పరిమితం చేసినట్లు అవుతుందని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. తాము మధ్యస్థ శక్తి కాదని, ‘మధ్యలో ఉన్న శక్తి’ అని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం ‘బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ

- మిగతా 2లో

## భారత్‌తో సంబంధాలు మళ్లీ గాడిన పడుతున్నాయి

### కెనడా విదేశాంగ మంత్రి



- నిజ్జర్ హత్య తర్వాత భారత్‌తో సంబంధాలు మెరుగుపడ్డాయన్న మంత్రి
- ఖలిస్థానీ నినాదాలపై సమతుల్యం పాటించాల్సి ఉందన్న అనితా ఆనంద్
- బిష్ణోయ్ గ్యాంగ్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించిన కెనడా ప్రభుత్వం
- డిసెంబర్‌లో కెనడాలో ప్రధాని మోదీ పర్యటించే అవకాశం

- మిగతా 2లో

## వచ్చే బతుకమ్మ నాటికి పోచారంలో ఇందిరమ్మ టవర్స్

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌ను వచ్చే ఏడాది బతుకమ్మ పండగ నాటికి పూర్తి చేసి అక్కడ వేడుకలు నిర్వహిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భారాస హయాంలో.. ఆ కుటుంబం ప్రాతినిధ్యం వహించిన నియోజకర్గాలకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పరిమితంకాగా... తమ ప్రభుత్వం పార్టీలకతీతంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానంగా చూస్తోందని పొంగులేటి స్పష్టంచేశారు. బుధవారం పోచారంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరానికి రూ.వందల కోట్లు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే

- మిగతా 2లో




## గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లకు తెలంగాణ బెస్ట్ డెస్టినేషన్



- ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణను ఉత్తమ గమ్యస్థానంగా మారుస్తామన్న సీఎం
- ‘క్యూర్, ప్యూర్, రేర్’ జోన్ల ఏర్పాటుతో సమగ్రాభివృద్ధికి ప్రణాళిక
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను నిలపడమే లక్ష్యం
- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే మా సంకల్పం
- రాజకీయాలు ఎన్నికలకే పరిమితం, అభివృద్ధిపైనే మా పూర్తి దృష్టి అని స్పష్టం చేసిన సీఎం

ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణను అత్యుత్తమ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ జీడీపీలో ప్రస్తుతం 5 శాతంగా ఉన్న తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆయన తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఫెడరేషన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఈ సందర్భంగా ‘తెలంగాణ రైజింగ్: 2047 విజన్ డాక్యుమెంట్’ను వివరిస్తూ, రాష్ట్రాన్ని మూడు ప్రధాన జోన్లుగా విభజించి అభివృద్ధి చేయాలన్న తమ ప్రణాళికను వెల్లడించారు. “2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ‘క్యూర్ , ప్యూర్ , రేర్ ’ అనే మూడు జోన్లను అభివృద్ధి చేయాలని

- మిగతా 2లో




## కమిషన్ల కోసమే సింగరేణిని దోచుకుంటున్నారు

### రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

- వాటాలు తేలకపోవడం వల్లే నైని టెండర్లు రద్దు చేశారని విమర్శ
- సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరుతో రూ.10,000 కోట్ల కుంభకోణం జరిగిందన్న కేటీఆర్
- సింగరేణి అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని వెల్లడి

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల కోసం సింగరేణి సంస్థను పంచుకొని దోచుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావు (కేటీఆర్) ఆరోపించారు. సింగరేణిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమాత్రం శ్రద్ధ లేదని, ఆయన పాలనలో సంస్థ భ్రష్టుపట్టిపోతోందని విమర్శించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో అక్టోబర్ 14న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘సింగరేణి కార్మిక గర్జన’ సభలో ఆయన ప్రసంగించారు.

కమిషన్ల లెక్కలు తేలకపోవడం వల్లే నైని టెండర్లను ప్రభుత్వం రద్దు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. నైని కుంభకోణాన్ని ఆపి రూ.30,000 కోట్లు ఆదా చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పడాన్ని ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ పెద్దల మధ్య వాటాలు తేలనప్పుడే ఇలాంటి కుంభకోణాలు బయటకు వస్తాయని ఎద్దేవా చేశారు. ‘సైట్ విజిట్ సర్టిఫికెట్’ అనే కొత్త నిబంధన పేరుతో సింగరేణిలో సుమారు రూ.10,000 కోట్ల భారీ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. దీనితో పాటు సోలార్, జిలెటిన్ స్టిక్స్ కొనుగోళ్లు, మరో నాలుగైదు అంశాల్లోనూ పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.సింగరేణి కార్మికుల జీవితాలను నాశనం చేస్తున్న ఈ అక్రమాలపై ఆధారాలతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశామని కేటీఆర్ వెల్లడించారు. ఇప్పటికే సింగరేణిలో జరుగుతున్న దోపిడీపై చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి సైతం ముఖ్యమంత్రికి లేఖ రాసిన విషయాన్ని



## నల్గొండకు నీళ్లు ఇవ్వొద్దంటూ సీఎంపై అధికారులు ఒత్తిడి చేస్తున్నారు

### గుత్తా సుఖేందర్ రెడ్డి ఫైర్

- డిండి ప్రాజెక్టుకు నీళ్లు కేటాయించవద్దని అధికారులు చెప్పారని గుత్తా ఆగ్రహం
- ప్రాంతాల మధ్య భేదాలు చూపొద్దని ప్రభుత్వానికి సూచన
- నల్గొండ జిల్లాలో 7 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోందని వెల్లడి

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. నల్గొండ జిల్లాకు సాగునీరు అందకుండా అడ్డుకునేందుకు కొందరు అధికారులు ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనివల్ల జిల్లా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని

- మిగతా 2లో

## కరెంట్ కోతలపై రేవంత్ రెడ్డి ఉగ్రరూపం.. అధికారులకు తీవ్ర హెచ్చరిక



- పదేపదే చెప్పినా పరిస్థితి మారలేదని అధికారులపై అసహనం
- నిర్లక్ష్యం చేస్తే స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జెన్కో సీఎండీని సస్పెండ్ చేస్తానని హెచ్చరిక
- రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై యూకే మేయర్ల బృందంతో సీఎం చర్చలు
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ఆహ్వానం

తెలంగాణలో తరచూ తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల పనితీరుపై ఆయన నిప్పులు చెరిగారు. ఎన్నిసార్లు ఆదేశాలు ఇచ్చినా పరిస్థితిలో మార్పు రాకపోవడంపై

- మిగతా 2లో

## ప్రజాబలంపై కాదు.. పోలీసు బలంపై ఆధారపడ్డారు

- స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందని కన్నబాబు ఆరోపణ
- కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా అభ్యర్థులను అడ్డుకుంటున్నారని విమర్శ
- వైసీపీ కార్యకర్తలపై పాత కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపాటు

- మిగతా 2లో



### జగన్ అక్రమాస్తుల కేసులపై కీలక పరిణామం..

## ఇక రోజువారీ విచారణ

- జగన్ ఈడీ కేసులపైనా ఇక రోజువారీ విచారణ
- విచారణ వేగవంతం చేయాలని సీబీఐ కోర్టు నిర్ణయం
- జగన్‌తో పాటు 70 మంది నిందితుల వ్యక్తిగత విచారణ
- పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 9 ఈడీ ఛార్జిషీట్లు

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై ఉన్న సీబీఐ కేసులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

- మిగతా 2లో



జనరల్ న్యూస్
ఆర్యాద్వి
www.aryadvi.com

## జగన్ అక్రమాస్తుల కేసులపై కీలక పరిణామం.. ఇక రోజువారీ విచారణ

- మొదటి పేజీ తరువాయి
(ఈడీ) కేసులను కూడా రోజువారీగా విచారించాలని సీబీఐ కో ర్టు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణ వేగవంతం కానుంది. ఈ కేసుల్లో జగన్‌తో పా టు మరో 70 మంది నిందితులను వ్యక్తిగతంగా విచారించాలని న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. జగన్‌పై దాదాపు దశాబ్దకాలంగా 9 ఈడీ ఛార్జిషీట్లు న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్నాయి. వీటిపై విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఈడీ అధికారులు ఇప్పటికే తెలంగాణ హైకోర్టును ఆశ్రయిం చారు. సీబీఐ కోర్టులో నిందితులు దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్లపై తీర్పులు రాకపోవడంతో కేసుల విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ తన పిటిషన్‌లో పేర్కొంది. ఈడీతో పాటు మాజీ మంత్రి హరిరామజోగయ్య, మరికొందరు కూడా విచార ణను వేగవంతం చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సీబీఐ కోర్టు తీసుకున్న తాజా నిర్ణయంతో జగన్‌పై ఉన్న కేసుల విచారణ ఇకపై వేగంగా ముందుకు సాగే అవకాశం కనిపిస్తోంది.

## కమిషన్ల కోసమే సింగరేణిని దోచుకుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి
ఆయన గుర్తుచేశారు. అధికార పార్టీ నేతలు ఒకరినొకరు కాపాడుకుంటూ, కమిషన్ల కోసం సింగరేణిని కొల్లగొడుతున్నారని ఆయన మండిపడ్డారు. సింగరేణిలో జరుగుతున్న అవకతవకలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## పాక్ సహా 31 దేశాల పైలట్లపై 'ఎయిర్ ఫ్రాన్స్' నిషేధం

ఇజ్రాయెల్‌కు వెళ్లే తమ విమానాల్లో పనిచేసే సిబ్బంది విషయంలో ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనలను పాటించనున్నట్లు ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఫ్రాన్స్ ధృవీకరించింది. ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు లేని పాకిస్థాన్ సహా 31 దేశాలకు చెందిన పైలట్లు, క్యాబిన్ సిబ్బందిని తమ దేశంలోకి అనుమతించబోమని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎయిర్ ఫ్రాన్స్ తన సిబ్బందికి సమాచారం అందించింది.

ఇటీవల ఫ్లైదుబాయ్ విమానంలో చోటుచేసుకున్న భద్రతా సంఘటనే ఈ కఠిన నిబంధనలకు దారితీసింది. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానాన్ని ఒమన్‌కు చెందిన సహ పైలట్ హైజాక్ చేసేందుకు యత్నించిన విషయం తెలిసిందే. బెన్ గురియన్ విమానాశ్రయాన్ని ఢీకొట్టేందుకు ప్లాన్ చేశాడని, ఈ క్రమంలో భారత కెప్టెన్‌పై దాడి చేశాడని తెలిసింది. ఈ ఘటన జరిగిన మరుసటి రోజే ఇజ్రాయెల్ రవాణా మంత్రిత్వ శాఖ విదేశీ విమానయాన సంస్థలకు ఓ ఆదేశం జారీ చేసింది. పాకిస్థాన్, ఇరాన్, సౌదీ అరేబియా, అల్జీరియా, ట్యూనీషియా, ఒమన్ వంటి 31 ముస్లిం మెజారిటీ దేశాల జాతీయత లేదా ద్వంద్వ పౌరసత్వం ఉన్న సిబ్బందిని ఇజ్రాయెల్‌కు వచ్చే విమానాల్లో నియమించవద్దని స్పష్టం చేసింది. ఈ నిబంధనలను పాటించకపోతే సంస్థతో పాటు ఉద్యోగులు కూడా చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎయిర్ ఫ్రాన్స్ తన అంతర్గత మెమోలో పేర్కొన్నట్లు సమాచారం. అయితే, ఎయిర్ ఫ్రాన్స్ నిర్ణయం ఫ్రాన్స్‌లో న్యాయపరమైన చిక్కులకు దారితీసే అవకాశం ఉంది. జాతీయత లేదా మతం ఆధారంగా వివక్ష చూపడాన్ని ఫ్రెంచ్ ఉపాధి చట్టాలు నిషేధిస్తున్నాయి. ఇది ఆ దేశ చట్టాలకు విరుద్ధమని న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు దేశ భద్రత దృష్ట్యా తన గగనతలాన్ని నియంత్రించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉన్నప్పటికీ, ఈ నిబంధనలను అమలు చేయడం వల్ల విమానయాన సంస్థలు తమ సొంత దేశాల్లో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఈ నిబంధనల వల్ల విమానయాన సంస్థల సిబ్బంది షెడ్యూలింగ్‌పై ఎలాంటి ప్రభావం పడుతుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

## భారత్ ఎదుగుదలను మేమే పరిమితం చేసుకోలేం

- మొదటి పేజీ తరువాయి
ఫోరమ్'లో జరిగిన ఒక చర్చా కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌ను మధ్యస్థ శక్తిగా ఎందుకు అభివర్ణించకూడదు అని అడిగిన ప్రశ్నకు జైశంకర్ బదులిస్తూ, "ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా, సుమారు నాలుగు ట్రిలియన్ డాలర్ల జీడీపీతో, భవిష్యత్తులో అపారమైన అభివృద్ధి అవకాశాలు ఉన్న దేశానికి 'మధ్యస్థాయి శక్తి' అనే వర్ణన సౌకర్యంగా ఉండదు. ఆ నిర్వచనంతో మనల్ని మనమే పరిమితం చేసుకున్నట్టు అవుతుంది" అని వివరించారు. ఇతరులకు సాధికారత కల్పించే దేశాలనే మధ్యస్థ శక్తులుగా ప్రధాని మోదీ అభివర్ణించారని, కానీ భారత్ విషయంలో ఈ నిర్వచనం సరిపోదని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రపంచం కేవలం మధ్యస్థాయి శక్తులతోనే కాకుండా ఇతర దేశాలపై ఒత్తిడి తెచ్చే సాధనాలతో నిండి ఉందని జైశంకర్ విశ్లేషించారు. "ఆర్థిక ఆంక్షలు, ఫైనాన్స్ వంటి అంశాలను కూడా ఇప్పుడు అస్త్రాలుగా వాడుకుంటున్నారు. ఇది ప్రపంచాన్ని మరింత సంక్లిష్టంగా మారుస్తోంది" అని ఆయన అన్నారు. భవిష్యత్తులో పోటీ స్వరూపం మారనుందని జైశంకర్ అభిప్రాయపడ్డారు. ప్రతి దేశం తమ బలాలు, వనరులతో చర్చలకు వస్తుందని, పరస్పర అవసరాల ఆధారంగా ఒప్పందాలు ఉంటాయని అన్నారు. "చర్చల్లో ఎవరు ఎక్కడ కూర్చుంటారు, ఎవరు గట్టిగా మాట్లాడతారు అనే విషయాలు మారుతాయి. ఈ మార్పుల గురించి నిరాశావాద దృక్పథం అవసరం లేదు" అని ఆయన భవిష్యత్ ప్రపంచ తీరును అంచనా వేశారు.

# గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లకు తెలంగాణ బెస్ట్ డెస్టినేషన్

- మొదటి పేజీ తరువాయి
సంకల్పించాం" అని వివరించారు.
క్యూర్ (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ): హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లోపలి ప్రాంతాన్ని ఐటీ, సేవా రంగాలు, అత్యాధునిక టెక్నాలజీ, ఆవిష్కరణలకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.
ప్యూర్ (పెరి-అర్బన్ రీజియన్ ఎకానమీ): ఓఆర్ఆర్, రీజనల్ రింగ్ రోడ్ మధ్య ఉన్న ప్రాంతంలో తయారీ పరిశ్రమలు, ఇండస్ట్రియల్ పార్కులు, లాజిస్టిక్స్ రంగాన్ని ప్రోత్సహిస్తామని చెప్పారు.
రేర్ (రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ): గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, గ్రామీణ ఉపాధిపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తవుతాయని, ప్రధాని మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడంలో రాష్ట్రాల సహకారం కీలకమని రేవంత్ రెడ్డి అన్నారు. "మా ప్రధాన దృష్టి అభివృద్ధిపైనే ఉంది. రాజకీయాలు కేవలం ఎన్నికలకే పరిమితం కావాలి" అని ఆయన వ్యాఖ్యానించారు. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు హైదరాబాద్ ప్రపంచస్థాయి నగరంగా ఎలా రూపాంతరం చెందిందో గుర్తుచేశారు. పెట్టుబడిదారులకు స్నేహపూర్వక విధానాలతో పూర్తి రక్షణ కల్పిస్తామని, 'తెలంగాణ రైజింగ్' లక్ష్యాల సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక పారిశ్రామికవేత్తలు ప్రపంచస్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సూచించారు.

## పాత రోజులంటే పాలమూరు నుంచి వలసలేనా..?

- మొదటి పేజీ తరువాయి
ఇద్దరు వలస కూలీలు మృతిచెందగా.. బాధిత కుటుంబాలను హరీశ్‌రావు బుధవారం పరామర్శించారు. పార్టీ తరఫున అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టి రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వం కారణమవుతోందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో రైతులకు గ్రహణం పట్టిందని ఆరోపించారు. జూరాలకు రెండు వందల టీఎంసీలకుపైగా వరద వచ్చినా.. ఎత్తిపోయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఓ పక్క మన జలాశయాలు వెలవెలబోతుంటే ఏపీలో నిండుగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఏపీకి మేలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించిందని ఆరోపించారు. ఓ వైపు పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీలో కుప్పం వరకు నీరు పారిస్తుంటే.. కృష్ణా, తుంగభద్రల నడుమ ఉన్న పాలమూరు రైతులు పంటలను ఎండబెట్టుకునే పరిస్థితి కల్పించారన్నారు. వచ్చే యాసంగిలో పంటలు సాగు చేయవద్దని చెప్పడమంటే.. ప్రభుత్వ చేతకాని తనంకాక ఇంకేమిటని ప్రశ్నించారు. జలవిద్యుత్తు పూర్తిగా నిలిచిపోగా.. థర్మల్ విద్యుత్తుకు బొగ్గు కూడా సరఫరా చేయలేక సర్కారు చతికిలపడిందన్నారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ కోతలపై రేవంత్ రెడ్డి ఉగ్రరూపం.. అధికారులకు తీవ్ర హెచ్చరిక

- మొదటి పేజీ తరువాయి
తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సీఎం, అధికారులు తమ తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని, ఉన్నతస్థాయి అధికారులను సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడబోనని గట్టి హెచ్చరిక జారీ చేశారు. బుధవారం విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. భవిష్యత్తులో విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ, ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు పూర్తిస్థాయిలో లింకేజీలు ఉన్నప్పటికీ, విద్యుత్ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో ఎందుకు జరగడం లేదని నిలదీశారు. "పదేపదే చెప్పినా మీలో చలనం రావడం లేదు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? ఇదే నిర్లక్ష్యం కొనసాగితే ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ చీఫ్ సెక్రటరీ), జెన్‌కో సీఎండీ సహా ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. విద్యుత్ కోతలకు గల కారణాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని, సరఫరాను సాధారణ స్థితికి తెచ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

యూకే మేయర్లతో సీఎం భేటీ

అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మేయర్ల ప్రతినిధి బృందం కలిసింది. ఈ సమావేశంలో తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా హెల్త్‌కేర్, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్స్, పరిశోధన, తయారీ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను సీఎం వారికి వివరించారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వ్యాపార అనుకూల వాతావరణం ఉన్నాయని తెలిపారు.
ఈ సందర్భంగా "యూకే-ఇండియా సీఈటీఏ అండ్ రీజనల్ సినర్జీస్" అనే అంశంపై యూకే-ఇండియా బిజినెస్ కౌన్సిల్ రూపొందించిన నివేదికను సీఎం ఆవిష్కరించారు. అనంతరం, డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026"కు హాజరు కావాల్సిందిగా యూకే ప్రతినిధులను ఆయన సాదరంగా ఆహ్వానించారు.

## వచ్చే బతుకమ్మ నాటికి పోచారంలో ఇందిరమ్మ టవర్స్

- మొదటి పేజీ తరువాయి
వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు ఛార్జీల్లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా తొలివిడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరుచేయగా.. ఇప్పటి వరకు 2.20 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. గత భారాస ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తిచేసి మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో.. 6 వేలకుపైగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు. వాటిని దూర ప్రాంతాలవారికి కేటాయించడంతో వృథాగా పడి ఉన్నాయని చెప్పారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుకు ఇస్తున్న రూ.5 లక్షల్లో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.1.50 లక్షలని పేర్కొన్నారు. మల్లారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మిగిలి ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. అనంతరం టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపు చేశారు. పలువురికి షాదీ ముబారాక్, కల్యాణలక్ష్మి చెక్కులను మంత్రులు అందజేశారు.

## ఢిల్లీలో అక్టోబర్ 16న 'తిరంగా' నిరసన..

- మొదటి పేజీ తరువాయి
ప్రదర్శన నిర్వహించనున్నట్లు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ప్రకటించారు. దేశభక్తులంతా జాతీయ జెండాలతో సెంట్రల్ పార్క్‌కు రావాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో విడుదల చేసిన వీడియో సందేశంలో ఈ నిరసనకు 'లెహ్రావో దో తిరంగా' అని పేరు పెట్టినట్లు దీప్కే తెలిపారు. కేవలం త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించినందుకే సౌరవ్ దాస్, ఆశు తోష్ రంకాలను జైలుకు పంపారని ఆయన ఆరోపించారు. అక్టోబర్ 16న సాయంత్రం 5 గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌కు జాతీయ జెండాలతో చేరుకోవాలని కోరారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం నేరం కాదని ఈ కార్యక్రమం ద్వారా చాటిచెబుతామని అన్నారు. ఢిల్లీకి రాలేని వారు తమ ప్రాంతాల్లో తిరంగా మార్చ్‌లు నిర్వహించాలని దీప్కే విజ్ఞప్తి చేశారు. జాతీయ జెండా తమ గర్వకారణమని, దాన్ని ప్రదర్శించడం నేరం కాదనే సందేశాన్ని అందించాలని కోరారు. ఈ నిరసన తర్వాత తనను కూడా అరెస్టు చేసే అవకాశం ఉందని, అయినా ఆందోళన చెందడం లేదని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తానని స్పష్టం చేశారు.

**ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ**

మరోవైపు, జంతర్ మంతర్‌లోకి అక్రమంగా ప్రవేశించిన కేసులో సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలకు బుధవారం ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. సీజేపీకి చెందిన మరో నేత అజింక్య షిండే వ్యక్తిగత పూచీకత్తుపై విడుదలయ్యారు. దాస్‌ను తీహార్ జైలులోని రెండో నంబర్ జైలులో, రంకాను నాలుగో నంబర్ జైలులో వేర్వేరుగా ఉంచినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. ముగ్గురు సీజేపీ సభ్యులను జంతర్ మంతర్‌లోకి చొరబడినందుకు ముందస్తు నిర్బంధంలోకి తీసుకున్నారు. జంతర్ మంతర్‌ను నిరసనలకు కేటాయించిన అధికారిక ప్రదేశాల జాబితా నుంచి తొలగించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

### నల్గొండకు నీళ్లు ఇవ్వొద్దంటూ
## సీఎంపై అధికారులు ఒత్తిడి చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి
అన్నారు. నల్గొండలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈమేరకు ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లన్నీ పాలమూరుకే కేటాయించాలని, డిండి ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వొద్దని కొందరు వాదించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "డిండికి నీళ్లు కేటాయించవద్దని అనడం ఏంటి? నల్గొండకు నీళ్లు ఎలా ఇస్తారని సీఎంపై అధికారులు ఒత్తిడి తేవడం ఏంటి?" అని సూటిగా ప్రశ్నించారు. ఇటువంటి ఒత్తిళ్లకు ప్రభుత్వం తలొగ్గకూడదని, ప్రాంతాల మధ్య వివక్ష చూపకుండా పాలకులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. ప్రస్తుతం నల్గొండ జిల్లాలో కేవలం 7 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందని గుత్తా గుర్తుచేశారు. మరోవైపు, పాలమూరు ప్రాంతంలో 25 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు ప్రారంభించినప్పటికీ, వాటికి నీటి వనరులపై స్పష్టత లేదని అన్నారు. ఈ వివాదానికి ముగింపు పలికేందుకు ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, సమస్యకు సామరస్యపూర్వక పరిష్కారం కనుగొనాలని ఆయన సూచించారు.

## జర్మనీలో ఘోర అగ్నిప్రమాదం.. ముగ్గురు భారతీయుల సజీవ దహనం

- మొదటి పేజీ తరువాయి
ఓ నివాస భవనంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనలో మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ సంఘటనపై హత్య అనుమానంతో పోలీసులు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బోచుమ్‌లోని హోఫ్‌స్టెడ్ జిల్లాలో ఉన్న ఓ నివాస భవనంలో మంగళవారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అనంతరం భవనంలోని రెండో అంతస్తులో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లో ముగ్గురి మృతదేహాలను గుర్తించారు. మృతులను 25, 27 ఏళ్ల వయసున్న ఇద్దరు యువతులుగా, 26 ఏళ్ల యువకుడిగా గుర్తించారు. వీరంతా భారతీయులని అధికారులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో పొగ పీల్చడం వల్ల తీవ్ర అస్వస్థతకు గురైన మరో ఐదుగురిని చికిత్స కోసం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే గాయపడిన వారి జాతీయతకు సంబంధించిన వివరాలు తెలియరాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక విచారణ అనంతరం అదే భవనంలో నివసించే 41 ఏళ్ల రొమేనియా దేశస్థుడిని హత్య అనుమానంతో అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా లేక ఎవరైనా ఉద్దేశపూర్వకంగా చేశారా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

## భారత్‌తో సంబంధాలు మళ్లీ గాడిన పడుతున్నాయి

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత తీవ్రంగా దెబ్బతిన్న భారత్-కెనడా ద్వైపాక్షిక సంబంధాలు ఇప్పుడు మళ్లీ గాడిన పడుతున్నాయని, క్రమంగా బలపడుతున్నాయని కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ అన్నారు. ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య సంబంధాలలో చోటుచేసుకుంటున్న ఈ మార్పును ఆమె ఒక "ఆహ్వానించదగ్గ పరిణామం"గా అభివర్ణించారు.
వాణిజ్యం, పర్యాటకం, విద్య వంటి రంగాల్లో ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు చాలా లోతుగా, బలంగా ఉన్నాయని ఆనంద్ తెలిపారు. రాబోయే దశాబ్దంలో అమెరికాయేతర దేశాలతో వాణిజ్యాన్ని రెట్టింపు చేసుకోవాలని కెనడా లక్ష్యంగా పెట్టుకుందని, ఈ నేపథ్యంలో 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో ఆరవ అతిపెద్ద శక్తిగా ఉన్న భారత్ తమకు ఎంతో ముఖ్యమని ఆమె నొక్కిచెప్పారు. నిజ్జర్ హత్య ఉదంతంపై మాట్లాడుతూ.. కెనడా గడ్డపై ఒక కెనడా పౌరుడి హత్యకు సంబంధించిన కేసులో న్యాయపరమైన విచారణ కొనసాగుతోందని ఆమె స్పష్టం చేశారు. చట్టబద్ధ పాలన, దేశీయ భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వంతో చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించామని, ఇందులో భాగంగానే 'బిష్ణోయ్ గ్యాంగ్'ను ఉగ్రవాద సంస్థగా గుర్తించామని వెల్లడించారు. కెనడాలో నిరసనల సందర్భంగా ఖలిస్థాన్ అనుకూల నినాదాలు, ఇందిరా గాంధీ హత్యను ప్రస్తావించడం వంటి ఘటనలపై అడిగిన ప్రశ్నకు.. కెనడాలో భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రజా భద్రతకు మధ్య సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని బదులిచ్చారు. ఈ అంశాన్ని దేశ ప్రజా భద్రత, న్యాయశాఖ మంత్రులు పర్యవేక్షిస్తున్నారని, తన దృష్టి అంతా విదేశీ సంబంధాలపైనే ఉందని ఆమె వివరించారు.
కెనడా ప్రధాని మార్క్ కార్నీ, భారత ప్రధాని నరేంద్ర మోదీతో తన సంబంధానికి ఎంతో విలువ ఇస్తారని అనితా ఆనంద్ చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌లో కెనడా పర్యటనకు రానున్న ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు తాము ఎదురుచూస్తున్నామని ఆమె వెల్లడించారు. ఇప్పటికే ఇరు దేశాల రాయబార కార్యాలయాలను బలోపేతం చేశామని, ఇరు దేశాల నేతలు క్రమం తప్పకుండా సమావేశమవుతూ సంబంధాలను మెరుగుపరుస్తున్నారని గుర్తుచేశారు.

# అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) వారోత్సవాలు: పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి: అక్టోబర్: 14:**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు దేశ శాంతిభద్రతలు, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.

**ఓపెన్ హౌస్ కార్యక్రమాలు**
పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించి పోలీసుల విధులు, ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, పోలీసుల ప్రతిభ, త్యాగాలను ప్రజలకు వివరించనున్నారు.
వ్యాసరచన పోటీలు విద్యార్థులకు(12వ తరగతి వరకు ఉన్న విద్యార్థుల కోసం )
1.సైబర్ నేరాల నివారణలో పోలీసు పౌరుల యొక్క పాత్ర
2.డ్రగ్స్ నిర్వహణ: నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స నుండి ఎలా దురంగా ఉండగలరు
డిగ్రీ మరియు అంతకంటే పై స్థాయి విద్యార్థుల కోసం
1.సోషల్ మీడియా దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర
2.తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర
పోలీస్ సిబ్బందికి రెండు కేటగిరీల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు.
కేటగిరీ-1: కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ స్థాయి వరకు
1.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుండి ఎటువంటి సేవలను ఆశిస్తారు?
2.పోలీసు అధికారుల జీవితాల్లో సోషల్ మీడియా పాత్ర మీడియాకు బానిస కాకుండా ఉండటం మరియు వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాల కోసం దానిని సద్వినియోగం చేసుకోవడం ఎలా
కేటగిరీ-2: ఎస్ఐ మరియు పై స్థాయి అధికారులకు
1.పౌరులమన్ననలు పొందటానికి పోలీసులు చేయవలసిన కృషి

**2.క్షేత్రస్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయడం**
ఈ పోటీలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో నిర్వహించనున్నారు. వ్యాసం 500 పదాలకు మించకూడదు. ప్రతిభ కనబరిచిన మొదటి ముగ్గురికి అవార్డులు అందజేయడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.

**రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీలు:**
పోలీస్ అమరవీరుల స్మరణార్థం రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీలు నిర్వహించనున్నారు. సైకిల్ ర్యాలీల్లో యువత, విద్యార్థులను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయనున్నారు.

**అమరవీరుల కుటుంబాల పరామర్శ:**
పోలీస్ అధికారులు అమరవీరుల కుటుంబాల ఇళ్లకు స్వయంగా వెళ్లి వారిని పరామర్శించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు. అమరవీరుల విగ్రహాలు లేదా ఫొటోలు ఉన్న ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ స్థాయి లేదా అంతకంటే పై స్థాయి అధికారులు గ్రామ పెద్దలు,యువత, విద్యార్థుల సమక్షంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు.

**షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు:**
పోలీస్ అమరవీరుల త్యాగాలు,పోలీసుల విధులు,ప్రతిభ, ప్రజల రక్షణ వంటి అంశాలపై యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు షార్ట్ ఫిల్మ్,ఫోటోగ్రఫీ పోటీల్లో పాల్గొనాలని కమిషనర్ కోరారు.పాల్గొనేవారు 3 ఫోటోలు మరియు 3 నిమిషాలకు మించని షార్ట్ ఫిల్మ్ రూపొందించి సమర్పించాలి. ఫోటోలు 10ఐ8 అంగుళాల పరిమాణంలో ఉండాలి. షార్ట్ ఫిల్మ్‌ను పెన్‌డ్రైవ్‌లో పూర్తి వివరాలతో అందజేయాలి. కమిషనరేట్ స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్ ఫిల్మ్స్,ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీల కోసం డీజీపీ కార్యాలయం, హైదరాబాద్‌కు పంపించనున్నారు.
ఫోటోలు,షార్ట్ ఫిల్మ్‌లను అక్టోబర్ 23వ తేదీ సాయంత్రంలోగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని పోలీస్ పి ఆర్ వో (8712659256) కార్యాలయంలో అందజేయాలి.

**అక్టోబర్ 21న స్మృతి పరేడ్**
అక్టోబర్ 21న పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా "స్మృతి పరేడ్", "పోలీస్ ఫ్లాగ్ డే" కార్యక్రమాలను పోలీస్ హెడ్ క్వాటర్స్ పరేడ్ గ్రౌండ్స్ లోని స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించి అమరవీరులకు నివాళులు అర్పించనున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

# తీరొక్క పూలతో అలంకరించి ఆరాధించే పండుగ బతుకమ్మ... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## ఉత్సాహభరితంగా కలెక్టరేట్ లో అట్ల బతుకమ్మ వేడుకలు

## కలెక్టరేట్ లో వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్






**ఖమ్మం ప్రతినిధి: అక్టోబర్ -14:** తీరొక్క పూలతో అలంకరించి పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ మన బతుకమ్మ అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఐదవ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, జిల్లా పరిశ్రమల శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా పౌర సంబంధాల శాఖ, సహాయ సంచాలకులు (సర్వే మరియు భూ రికార్డులు), ఉపాధి శాఖ, ఖజానా శాఖ, ముఖ్య ప్రణాళికాధికారి కార్యాలయం, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయం, జిల్లా సరఫరాల శాఖ, ఎస్డీసి, ఎస్సీ కార్పొరేషన్, గనుల శాఖ, కార్మిక శాఖ, గృహ నిర్మాణ శాఖ, పట్టణ ప్రణాళిక శాఖ తదితర అన్ని శాఖల మహిళా అధికారులు, మహిళా సిబ్బంది అంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పూజించారు. అమ్మవారికి కొబ్బరికాయ, ప్రసాదాలు సమర్పించి, జిల్లా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.
కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులను కలెక్టర్ ఉత్తేజపరిచారు.
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని కలెక్టర్ అన్నారు.
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఐడీఓసీ ప్రాంగణంలో వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. పూలతో ఆకర్షణీయంగా అలంకరించిన బతుకమ్మలు వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. మహిళా ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజలు నిర్వహించి, పూలు సమర్పిస్తూ సంప్రదాయాలను పాటించారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మల చుట్టూ చేరి ఉత్సాహంగా ఆడిపాడారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యత, ఆత్మీయత, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా వేడుకలు కొనసాగాయి. వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పూల అలంకరణలు, సంప్రదాయ పాటలు, ఆటపాటలతో కలెక్టర్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.
ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.





## ఇల్లు ప్రతి పేద కుటుంబం సొంత కల అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు



ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని బక్క హేమ్లాతండా గ్రామ సర్పంచ్ గుగులోత్ కృష్ణ నాయక్ గారు, ఉప సర్పంచ్ నేనావత్ సురేందర్ నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు కేతావత్ మంగత్య నాయక్,గారు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేందర్ నాయక్ గారు అన్నారు.బుదువారం నూతనకల్ మండలంలోని బక్క హేమ్లాతండా గ్రామంలో సర్పంచ్ కృష్ణ నాయక్ గారితో కలిసి పాత్తులోతు రవి - లి గారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యవతి, కాంగ్రెస్ నాయకులు మూడ్ చంపు నాయక్, పాత్తులోతు రవి నాయక్, పాత్తులోతు సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కన్నెగంటి వెంకటయ్య కు ప్రతిష్టాత్మక 'దాశరథీబి సినారె గజల్ కవి పురస్కారం ప్రదానం




**ఖమ్మం , అక్టోబర్ 14:**తెలుగు సాహిత్య ప్రక్రియలో విశిష్టమైన గజల్ ప్రక్రియ లో రచనా ,గాన కళలో చేసిన సేవలకు గుర్తింపుగా ప్రముఖ సాహితీవేత్త , గాయకుడు, ప్రధానోపాధ్యాయుడు కన్నెగంటి వెంకటయ్యకు ప్రతిష్టాత్మకమైన " దాశరథీబి సినారె గజల్ కవి పురస్కారం" లభించింది.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ గాయకుడు "మాస్ట్రో" డా. గజల్ శ్రీనివాస్ 50 వసంతాల సంగీత ఉత్సవం, 40 వసంతాల తెలుగు గజల్ గాన వేడుకలు, అరవై వసంతాల తెలుగు గజల్‌కు నీరాజనం మహోత్సవం బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పరిషత్ రోడ్డులోని భారతీయ విద్యా భవన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను గజల్ చారిటబుల్ ట్రస్ట్ (ఆంధ్రప్రదేశ్), భారతీయ విద్యా భవన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభా వేదిక పై కన్నెగంటి వెంకటయ్య కు, డాక్టర్ గజల్ శ్రీనివాస్, విల్సన్ శరత్ చంద్ర చేతుల మీదుగా శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం, విశిష్ట పురస్కార జ్ఞాపికను అందజేశారు. తెలుగు గజల్ వైభవాన్ని నలుదిశలా చాటిచెప్పే దిశగా ఆయన చేసిన సాహిత్య కృషిని ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు."తెలుగు గజల్ దిగ్గజాలు కి. శే సి. నారాయణరెడ్డి (సినారె), దాశరథి వంటి మహనీయుల స్ఫూర్తితో సాగుతున్న తన సాహితీ ప్రయాణం లో ఈ పురస్కారం తెలుగు గజల్ రచన పట్ల బాధ్యతను మరింతగా పెంచిందనీ కన్నెగంటి వెంకటయ్య తెలిపారు. ఈ గౌరవాన్ని అందించిన డా. గజల్ శ్రీనివాస్ కి, గజల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు, ధన్యవాదాలు తెలిపారు.

## మెట్రో ఫేజ్-2 పనుల్లో వేగం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణ పనులు వేగం పుంజుకుంటున్నాయి. ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా, నిర్మాణ పనులను పర్యవేక్షించేందుకు అత్యంత ముఖ్యమైన జనరల్ కన్సల్టెన్సీ (జీసీ)ల నియామక ప్రక్రియపై అధికారులు దృష్టి సారించారు. మొత్తం ఏడు కారిడార్లలో తొలి దశలో నాలుగు కీలక మార్గాలకు జీసీలను ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టారు.మొత్తం రూ.38,595 కోట్ల అంచనా వ్యయంతో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో ఫేజ్-2 విస్తరణ పనులు జరగనున్నాయి. ఇందులో భాగంగా రాయదుర్గం-కోకాపేట (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), ఎల్బీనగర్-హయత్?నగర్ (7.1 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.) కారిడార్ల పనుల పర్యవేక్షణ కోసం రెండు నెలల క్రితం టెండర్లు పిలిచారు. అయితే, ఆశించిన స్థాయిలో కంపెనీలు ముందుకు రాకపోవడంతో టెండర్ల గడువును ఈ నెల 22 వరకు పొడిగించారు. ఈ నాలుగు కారిడార్లకు జీసీల నియామకం పూర్తయితే పనుల్లో గణనీయమైన పురోగతి సాధించవచ్చని అధికారులు భావిస్తున్నారు.నిర్మాణ పనుల్లో జీసీల పాత్ర అత్యంత కీలకం. ప్రాజెక్టు డిజైన్ల రూపకల్పన, పనుల నాణ్యత పర్యవేక్షణ, కాంట్రాక్టర్లు, ఇతర సంస్థలతో సమన్వయం చేయడం వీరి ప్రధాన బాధ్యత. నిర్మాణ సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యలకు పరిష్కారాలు సూచిస్తూ, ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు హెచ్ఎంఆర్ఎల్‌కు నివేదించాల్సి ఉంటుంది. జీసీల ఎంపికను 'క్వాలిటీ కమ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్' (క్యూసీబీఎస్) పద్ధతిలో చేపట్టనున్నారు. అంటే, సంస్థల గత పనితీరు, సాంకేతిక సామర్థ్యం, నాణ్యతతో పాటు వారు కోట్ చేసిన వ్యయాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా ఎంపిక చేస్తారు.

జనరల్ న్యూస్
ఆర్యాద్వి
www.aryadvi.com

## జ్ఞానేశ్ కుమార్ పై మోదీకి అంత ప్రేమ ఎందుకు?

### - సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం

**సింగరేణి : అక్టోబర్, 14:**

దేశ ప్రజలు ముక్తకంఠంతో జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని విద్యార్థులు యువజనలు ప్రజలు రోడ్లమీద కొచ్చి దేశ రాజధాని ఢిల్లీ లో పోరాడుతుంటే ప్రజలపై దేశం కని విని ఎరుగని రీతిలో నిర్బంధం ప్రయోగించడం వెనుక జ్ఞానేశ్ కుమార్ పై మోదీకి అంత ప్రేమ ఎందుకు అని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ప్రశ్నించారు.

స్థానిక భాగం రామ నరసయ్య భవనంలో సిపిఎం సింగరేణి మండల కమిటీ శాఖ కార్యదర్శిల సమావేశం మండల కమిటీ సభ్యులకు వల్లబోయిన కొండలరావు అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా విషయంలో మోడీ ఎన్నికల కమిషనర్ కు మద్దతు ఇవ్వడం వెనుక మోడీ ప్రభుత్వ కుట్ర దాగి ఉన్నదని అందులో భాగంగానే చర్యలు తీసుకోవడం లేదని జ్ఞానేశ్ కుమార్ చేసిన తప్పులైన ా×= లో అవకతవకలు, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎంపికలో చట్టాల మార్పు, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కు జీవితకాలం చేసిన తప్పులకు ఎలాంటి శిక్ష లేకుండా చట్టం తేవడం ఆ కుట్రలో భాగమేనని స్వామి భక్తికి దక్షిణ ఇచ్చినట్లుగా రాజ్యాంగబద్ధంగా పనిచేయవలసిన ఎన్నికల కమిషన్ ను బిజెపి జేబు సంస్థగా మార్చి 13 కోట్ల ఓట్లు తీసివేయడం, ఓటు నమోదు ఫామ్స్ లో నిబంధనలు మార్చడం, సుప్రీంకోర్టు తీర్పులను కాలరాయడం, తోటి కమిషనర్ల సలహాలు పాటించకుండా ఏకపక్షంగా వ్యవహరించడం ఇదంతా సుప్రీంకోర్టు జడ్జి బియాన్ చెప్పినట్లుగా భారత రాజ్యాంగాని కి విరుద్ధమని ఇది ప్రజల హక్కులను కాలరాయడమేనని జ్ఞానేశ్ కుమార్ ఈ చర్యలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడుతుంటే



భయపడిన మోడీ ప్రభుత్వం ఢిల్లీని ఎమర్జెన్సీ అంతకుమించి కర్ఫ్యూ అంతకుమించి లాక్ డౌన్ లోకి దేశ రాజధాని నగరాన్ని మార్చి విద్యార్థులు యువకులు ప్రజాప్రతినిధులు మహిళలు జర్నలిస్టులు అనేది లేకుండా విపరీతంగా నిర్బంధించడం ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఆఖరికి ఈ ఉద్యమంపై ఆర్ఎస్ఎస్ గుండాలను మరియు ఇంటర్నెట్ నిలుపుదల, బిజెపి నాయకుల అవాకులు చవాకులు సోషల్ మీడియాలో వక్రీకరణలు అవమాన పరిచే వంటి నిరంకుశ విధానాలతో విశ్వ గురువు అని చెప్పుకుంటున్న మోదీ పరిపాలనలో ప్రపంచం ముందు భారత దేశ పరువు పోయే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ప్రజా ఉద్యమాలే అధిక ధరలు, నిరుద్యోగం, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా సంపద కాపాడడం వంటి సమస్యలకు మార్గమని ఆ దారిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని భూక్య వీరభద్రం పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే నరేంద్ర, వజ్జా రామారావు, కురసం శ్రీను, బానోత్ కిషన్, గంగాధర్ ని ఉపేందర్, పాల్తీయ రాంజి, వాంకుడోత్ బాబురావు, చల్ల మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం "కలెక్టరేట్ లో" శిశు సంక్షేమ శాఖ" పిడి ప్రమీల" ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు..





**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 14:**ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం శిశు సంక్షేమ శాఖ "పిడి ప్రమీల" ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణములు ఐదవరోజు అట్ల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవముగా జరుపుకున్నారు . ఐసిడిఎస్ అధికారులు అంగనవాడి టీచర్లు భారీగా తరలి రావడం తో ఆ ప్రాంతం ఆహ్లాదకరంగా మారింది . చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి బతుకమ్మ చుట్టూ ఉయ్యాల పాటలతో , చప్పట్లు ఆటలతో , కోలాటాలతో ఆడుకోవడం జరిగింది . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు వీరభద్రమ్మ, కవిత, కమల ప్రియ, సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కలెక్టరేట్ ప్రాంగణంలో బతకమ్మ సంబరాలు విజయవంతం చేశారు .

## వ్యక్తిగత శత్రువులు ..రాజకీయాల్లో ప్రత్యర్థులు

తెలంగాణ రాజకీయాల్లో రోజురోజుకూ ప్రజా సమస్యల ప్రాతిపదికన జరగాల్సిన చర్చలు కనుమరుగవుతూ, వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హనన డిజిటల్ దాడులే ప్రధాన ఎజెండాగా మారుతున్నాయి. ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాల మధ్య సిద్ధాంతపరమైన విభేదాలు, ప్రజా విధానాలపై ఆరోగ్యకరమైన విమర్శలు ఉండటం సహజం. అయితే, ప్రస్తుత తెలంగాణ రాజకీయ వాతావరణం ప్రజా సమస్యలను పక్కనపెట్టి, నాయకుల వ్యక్తిగత జీవితాలు, ఆరోగ్యం, కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని సాగిస్తున్న క్యారెక్టర్ అస్సాసినేషన్ సంస్కృతికి అద్దం పడుతోంది.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనకు అస్వస్థత, జ్వరం కారణంగా రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటున్నట్లు, అందుబాటులో ఉండటం లేదని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే, ఒక నాయకుడి అనారోగ్యంపై సానుభూతి ప్రదర్శించాల్సింది పోయి, ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, సోషల్ మీడియా విభాగం నేతలు దాని వెనుక ఏదో రహస్య కారణం ఉందంటూ కథనాలు అల్లడం మొదలుపెట్టారు. దర్యాప్తు సంస్థల భయం వల్లే ఆయన అనారోగ్యం డ్రామా ఆడుతున్నారంటూ రకరకాల ఊహాగానాలతో ప్రచారం చేయడం రాజకీయ నైతికత ఏ స్థాయికి దిగజారిందో చాటిచెప్పింది.అదే సమయంలో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బిఆర్ఎస్ సానుభూతిపరులు, కాంగ్రెస్ వ్యతిరేకులు డిజిటల్ హ్యాండిల్స్ సాగిస్తున్న ప్రచారం కూడా హద్దులు దాటుతోంది. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి వ్యక్తిగత జీవితంపై అసభ్యకరమైన పోస్టులు పెట్టడం, మార్ఫింగ్ ఇమేజ్‌లు, వికృతమైన కంటెంట్‌ను వ్యాప్తి చేయడం పరిపాటిగా మారింది. ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారంటూ ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్లలో పలు కేసులు సైతం నమోదయ్యాయి. న్యాయపరమైన చర్యలు హెచ్చరిస్తున్నప్పటికీ, డిజిటల్ వేదికలపై వైరం ఏమాత్రం తగ్గడం లేదు.ఈ రకమైన డిజిటల్ యుద్ధానికి ప్రధాన కారణం ఇరు పార్టీల సోషల్ మీడియా ఆర్మీలు నిర్వహిస్తున్న శైలేనని భావిస్తున్నారు. యూట్యూబ్ ఛానెళ్లు, ఎక్స్ , ఫేస్‌బుక్ , వాట్సాప్ గ్రూపుల ద్వారా కంటెంట్‌ను వైరల్ చేసే క్రమంలో లైకులు, వ్యూస్, రాజకీయాధిపత్యం కోసం ప్రత్యర్థులపై అత్యంత నీచమైన పదజాలాన్ని ఉపయోగిస్తున్నారు. పాలనాపరమైన లోపాలు, విద్యుత్ సంక్షోభం, నిరుద్యోగం, ధరణి లేదా హైడ్రా వంటి ప్రజా సమస్యలపై చర్చించాల్సిన చోట, నాయకుల వ్యక్తిగత బలహీనతలు లేదా వ్యక్తిగత జీవితాలే డిజిటల్ వేదికల్లో ప్రధాన అంశాలుగా మారుతున్నాయి. తెలంగాణ సమాజం చైతన్యవంతమైన రాజకీయ పోరాటాలకు నిలయం. ఉమ్మడి రాష్ట్రంలో హుందాగా సాగిన సిద్ధాంత రాద్ధాంతాలు, హక్కుల పోరాటాల స్థానంలో ఇప్పుడు క్షుద్ర రాజకీయాలు చోటుచేసుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థకే చేటు తెస్తోంది. నాయకుల మధ్య శత్రుత్వం కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా వ్యక్తిగత కక్ష సాధింపుగా రూపాంతరం చెందుతుండటంతో, ద్వితీయ శ్రేణి కార్యకర్తలు కూడా క్షేత్రస్థాయిలో పరస్పరం దాడులకు తెగబడే వాతావరణం ఏర్పడుతోంది. ఈ ధోరణికి తక్షణమే అడ్డుకట్ట పడకపోతే, ప్రజా సమస్యలు గాలికి కొట్టుకుపోయి కేవలం బురదజల్లుడు రాజకీయాలే రాజ్యమేలుతాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. తమ పార్టీ సోషల్ మీడియా విభాగాలను అదుపులో ఉంచుకోవాల్సిన ప్రాథమిక బాధ్యత అగ్రనాయకత్వానిదే. వ్యక్తిగత దూషణలను, వికృతమైన డిజిటల్ పోస్టులను ఖండిస్తూ సీనియర్ నేతలు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేసినప్పుడే తెలంగాణ రాజకీయాల్లో పోగొట్టుకున్న హుందాతనాన్ని మళ్లీ పునరుద్ధరించడం సాధ్యమవుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## కోట మైసమ్మ జాతరలో మత విద్వేష ప్రచారం తగదు

### మత సంస్థల బ్యానర్లు తొలగించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### జాతరలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి : సీపీఎం డిమాండ్






**కారేపల్లి, అక్టోబర్ 14:**సింగరేణి మండలం ఉసిరికాయలపల్లిలో దసరా సందర్భంగా జరిగే కోట మైసమ్మ అమ్మవారి జాతర సందర్భంగా అలయ ప్రాంగణంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే బ్యానర్లను ఏర్పాటు చేయటాన్ని సీపీఐ(ఎం) ఆక్షేపించింది. తక్షణమే తొలగించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం ఉసిరికాయలపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. దసరా సందర్భంగా వైభవంగా జరిగే కోట మైసమ్మ జాతరకు కులమతాలకు అతీతంగా లక్షలాది మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. అయితే, జాతరలో హలాల్ నిషేధమంటూ, అమ్మవారి నైవేద్యం అపవిత్రమవుతుందంటూ కొన్ని మత ఉన్మాద సంస్థల పేరుతో బ్యానర్లు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఇలాంటి చర్యలు మత విద్వేషాలను పెంచుతాయని మతసామరస్య దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. అమ్మవారికి పాల పొంగళ్ళు, పులిహోర, దద్దోజనం వంటి పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తారని, భక్తులు తమ తమ ఆచారాల ప్రకారం మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. జాతరలో మతపరమైన నిషేధాల పేరుతో వివాదాలు సృష్టించడం తగదని, ఇలాంటి చర్యలను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సంబంధిత బ్యానర్లను తొలగించాలని, విశ్వ హిందూ పరిషత్, బజరంగదళ్ పేర్లతో బ్యానర్లు కట్టిన బాధ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జాతరను మతసామరస్యానికి ప్రతీకగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర నాయకులు బానోత్ బన్సీలాల్, దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, సైదులు, నరసయ్య, యాకేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎల్బీనగర్‌లో వైభవంగా అమ్మవారి పూజలు

- అన్నపూర్ణాదేవిగా దర్శనం.. 108 రకాల నైవేద్యాల సమర్పణ
- ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత

**ఖమ్మం ప్రతినిధి : అక్టోబర్, 14:**

నగరంలోని 8వ డివిజన్ ఎల్బీనగర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గో రోజు అమ్మవారు భక్తులకు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి భక్తిప్రపత్తులతో 108 రకాల పిండివంటలు, ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆశీస్సులతో, బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్ బాబు సహకారంతో బిఆర్ఎస్



నాయకుడు వాంకుడోత్ సురేష్ నాయక్ దంపతులు ఈ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోత్ కవిత ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంక్షేమానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని కొనియాడారు. కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోయిందని పేర్కొంటూ, మళ్లీ కేసీఆర్ ప్రజాపాలన రావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం వారు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.

కార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పగడాల నాగరాజు, చిరుమామిళ్ల కిరణ్, దండ జ్యోతి రెడ్డి అయ్యప్ప రెడ్డి, వీరేందర్ గౌడ్, మాటేటి కిరణ్ కుమార్, మోరంపూడి సాయి, బొడ్డు వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్వీట్లతో పోటీ... లెక్క తేల్చేస్తున్న పెద్దలు

**విజయవాడ అక్టోబరు 14 :** ఆంధ్రప్రదేశ్‌లో అధికార ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు , పవన్ కల్యాణ్ పరిపాలనాపరంగా ఎలాంటి విభేదాలు లేకపోయినా.. క్షేత్రస్థాయిని శాసించే సోషల్ మీడియా వేదికలపై మాత్రం నిత్యం అగ్గిరాజేస్తూనే ఉంది. ఇరు పార్టీల అధినేతలు భేటీ అవుతూ సమన్వయంతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నప్పటికీ, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో రెండు పార్టీల కార్యకర్తలు, సానుభూతిపరులు పరస్పరం చేసుకుంటున్న విమర్శలు తారాస్థాయికి చేరుతున్నాయి.పవన్ కల్యాణ్ ఏదైనా వ్యాఖ్య చేసిన తర్వాత టీడీపీ సోషల్ మీడియా విభాగాలు భావోద్వేగాలతో రియాక్ట్ కావడం, దానికి ప్రతిగా జనసేన సైనికులు గత త్యాగాలనుగుర్తుచేస్తూ విరుచుకుపడటం పరిపాటిగా మారింది. అటు కాకినాడ, పిఠాపురం నుంచి మొదలుకొని విశాఖ పెందుర్తి వంటి చోట్ల వరకు ఫ్లెక్సీల వివాదాలు, స్థానిక ఆధిపత్య పోరును సోషల్ మీడియా వేదికలకు ఎక్కించి ట్రోలింగ్ వార్ నడుపుతున్నారు. నాయకత్వం చెప్పే విధానపరమైన ప్రకటనల కంటే.. యూట్యూబ్ తంబ్‌నెయిల్స్, సోషల్ మీడియా రీల్స్‌లోని కట్ క్లిప్పింగులకే కార్యకర్తలుప్రాధాన్యతనిస్తూ ఒకరినొకరు కించపరుచుకునే స్థాయికి దిగజారుతున్నారు.ఇదే సమయంలో రాబోయే స్థానిక సంస్థల సమరానికి సంబంధించి సీట్ల పంపకాల లెక్కలను పార్టీ పెద్దల కంటే ముందే ఈ కీబోర్డ్ వారియర్స్ తేల్చేస్తుండటం మరింత హాస్యాస్పదంగా మారింది. 17 కార్పొరేషన్లు, 106 మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారైన వేళ.. ఏ సీటు తమకే దక్కాలి, ఎవరు ఎక్కడ త్యాగం చేయాలనే దానిపై సోషల్‌మీడియాలోనే ఎవరికి వారే జాబితాలు విడుదల చేసుకుంటున్నారు. విజయవాడ, విశాఖ, కాకినాడ మేయర్ సీట్లతో పాటు కీలక మున్సిపాలిటీలను జనసేనకే ఇవ్వాలని కొందరు, టీడీపీ సంప్రదాయ ఓటుబ్యాంకు ప్రకారం మెజారిటీ స్థానాలు తమకే ఉండాలని మరికొందరు సొంత సిద్ధాంతాలు వండి వారుస్తున్నారు. పెద్దలు కూర్చుని ఒక ఒప్పందానికి వస్తారన్న కనీస ఇంగితం లేకుండా.. ఎవరికి ఎన్ని సీట్లుకేటాయించాలన్న దానిపై వీరే లెక్కలు కడుతూ కూటమి మైత్రిని విషమించేలా చేస్తున్నారు.ఈ తరహా వర్గపోరు అంతిమంగా ప్రతిపక్షానికి రాజకీయ అస్త్రంగా మారుతుందన్న స్పృహ కేడర్‌లో లోపిస్తోంది.పార్టీల అధిష్ఠానాలు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, ఫేక్ అకౌంట్ల ప్రచారాలను నమ్మవద్దని హెచ్చరించినా.. సోషల్ మీడియాలో ముఠా కక్షల తరహాలో సాగుతున్న ఈ డిజిటల్ వార్ ఆగడం లేదు. ఒకవైపునాయకులు ఐక్యతను ప్రదర్శిస్తుంటే, మరోవైపు కార్యకర్తలు ఇలా కయ్యానికి కాలుదువ్వడం కూటమి క్షేత్రస్థాయి ఓటు బదిలీపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదముంది.

# మనమిత్ర ద్వారా కుల ధృవీకరణ పత్రాలు..

## మొబైల్ ద్వారానే డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం

**విజయవాడ అక్టోబరు 14 :** ఏపీ ప్రభుత్వం చాలా పనులను ఆన్‌లైన్ ద్వారా చేసుకునే వెసలుబాటు కల్పించింది. తాజాగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తమ కుల ధృవీకరణ పత్రాలు పొందే సదుపాయాన్ని కల్పించినట్లురియల్ టైమ్ గవర్నెన్స్ అధికారులు తెలిపారు. పౌరులు తమ కుల ధృవీకరణ పత్రాలలు కావాల్సినప్పుడు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లనవసరం లేదు. తాము ఉన్న చోటు నుంచే తమ మొబైల్‌ఫోన్ ద్వారాడౌన్‌లోడు చేసుకోవచ్చని ఆర్టీజీఎస్ రాష్ట్ర ప్రజలకు సూచించింది. మనమిత్రలోని రెవెన్యూ సేవల విభాగంలో పౌరులు రీ ఇష్యూయెన్స్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్స్ సెక్షన్ ఎంపిక చేసుకోవాలి. అందులో తమ ఆధార్ నంబరు ఎంటర్ చేసి, దాంతో ఓటీపీ పొందాలి. ఈ ఓటీపి అందులో నమోదు చేసిన తర్వాత కొన్ని వివరాలను మీరు ఫిల్ చేయాలి. తర్వాత మీరు క్యాస్ట్ సర్టిఫికెట్ పొందడానికి కావాల్సిన 40రూపాయలు రుసుమును వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే చెల్లించాలి. ఒకసారి చెల్లింపు అయిన తర్వాత వాట్సాప్‌లో మీ కుల ధృవీకరణ పత్రం డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇప్పటికే కులానికి సంబంధించినపత్రాలు జారీ అయిన వారు తమ సర్టిఫికెట్లను వాట్సాప్ ద్వారా తమకు కావాల్సిన సమయంలో కావాల్సినప్పుడు డౌన్లోడు చేసుకోవచ్చు. ప్రతిసారి కుల ధృవీకరణ పత్రాల కోసం రెవెన్యూ ఆఫీసులు, స్వర్ణగ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాలు, మీ సేవా కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ సదుపాయం ఇప్పటికే క్యాస్ట్ సర్టిఫికెట్ పొందినవారికి కల్పిస్తున్నామని..త్వరలో మనమిత్ర ద్వారా కొత్తగా కుల ధృవీకరణకు అప్లై చేసుకుని పొందే సదుపాయం కూడా కల్పించనున్నట్లు ఆర్టీజీఎస్ ఓ ప్రకటనలో తెలిపింది. మీరు ఏపీ పౌరుడు అయితే మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 కు ఎఱ (హాయ్) అని మెసేజ్ పంపాలి మీకు కావాల్సిన సర్వీసును ఎంచుకోవడం ఆప్షన్ పైన క్లిక్ చేయండి ఆ తరువాత రెవెన్యూ సేవల ఆప్షన్ ఎంపిక చేసుకోవాలిరీ–ఇష్యూయెన్స్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు ఆప్షన్ మీరు సెలక్ట్ చేసుకోవాలి మీ ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి. మీ మొబైల్ కు ఓటీపీ వస్తుంది.మీ రిజిస్టర్ అయిన మొబైల్‌కు వచ్చిన ఓటీపీనిఅడిగిన చోట టైపు చేయాలి ఆధార్ డెమోగ్రాఫిక్స్ రివ్యూలో అడిగిన వివరాలన్నీ నమోదు చేయాలి కుల ధృవీకరణ పత్రం పొందడానికి రూ.40 చెల్లించాలి ఈ నగదు చెల్లించడానికి ఉన్న పేమెంట్ గేట్ వేద్వారా మాత్రమే మీరు చెల్లించాలి: మీ కుల ధృవీకరణ పత్రం పీడీఎఫ్ డౌన్ లోడ్ అని వస్తుంది: మీ ఝుర్వ జవతీఅటఱఎ్ఖవ మీరు ప్రింట్ ఔట్ తీసుకోవచ్చు లేదా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# దిగుమతి రాజకీయం.. జనసేన నయా ట్రెండ్!




**విజయవాడ అక్టోబరు 14 :** రాజకీయాల్లో కుప్పిగెంతులు ఉంటాయి. ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి.. ఈ పార్టీ నుంచి ఆ పార్టీ నాయకులు మారడం అత్యంత సహజం. ముఖ్యంగా విపక్షంలో ఉన్న నేతలు అధికారంపై మోజుతో రూలింగ్ పార్టీల్లో చేరడం చాలా ఎక్కువగా జరుగుతుంటుంది. కానీ, ఏపీలో ఈ తరహా రాజకీయాలకు భిన్నమైన విధంగా దిగుమతి రాజకీయం నడుస్తోందని అంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూటమిగా ఏర్పడిన టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలు తమకు అవసరమైన నాయకులను ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి దిగుమతి చేసుకోవడమే ఈ ట్రెండ్ ఇక్కడి విశేషంగా చెబుతున్నారు. రాజకీయ అవసరాల రీత్యా టీడీపీ నుంచి రాధాకృష్ణను జనసేనను దిగుమతి చేసుకుందని పొలిటికల్ ఎనలిస్టులు చమత్కరిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల నుంచి కొనసాగుతున్న ఈ ట్రెండ్ ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని అంటున్నారు.

విజయవాడ మేయర్ పదవిని ఆశిస్తున్న జనసేన తమ పార్టీలో సమర్థుడైన నేత లేరన్న కారణంతో టీడీపీ నుంచి రాధాకృష్ణను తమ పార్టీలోకి తెచ్చుకుందని చెబుతున్నారు. దీనిద్వారా అంటున్నారు. ఇందుకు తాజా ఉదాహరణగా తాజాగా జనసేన కండువా కప్పుకున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ ఉదంతాన్ని సూచిస్తున్నారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేనలో చేరడంతో ఈ చర్చ మరింత ఎక్కువ అయింది. గత కొన్నిరోజులుగా రాధాకృష్ణ జనసేనలో చేరతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఆయన ప్రస్తుతం ఉన్న టీడీపీలో అసంతృప్తి లేదా అసౌకర్యం కారణంగా పార్టీ మారకపోవడమే కూటమి పార్టీలు మూడు తమకు అవసరమైన చోట అవసరమైన అభ్యర్థుల కోసం అభ్యర్థులను బదిలీ చేసుకునే కొత్త సంస్కృతి తీసుకువచ్చాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సమయం లేకపోవడం వల్ల ఈ పద్ధతి అనుసరించారని భావించినప్పటికీ, అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల తర్వాత కూడా అదే విధానాన్ని అనుసరించడమే ఆశ్చర్యానికి గురిచేస్తోందని అంటున్నారు. తమ పార్టీకి ఫలానా పదవి కావాలని కోరుకుంటున్న పార్టీల అగ్రనాయకత్వాలు ముందుగా ఆయా చోట్ల సమర్థులైన నాయకులు తయారు చేసుకోలేకపోవడాన్ని ఎత్తిచూపుతున్నారు.ఇక టీడీపీ నుంచి జనసేనలో చేరడం ద్వారా మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ దిగుమతి రాజకీయాలు 2.0కి తెరతీశారని వ్యాఖ్యానిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే విధంగా పలువురు నేతలు టీడీపీ నుంచి జనసేన, బీజేపీల్లోకి వెళ్లి ఎమ్మెల్యేలు అయిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రధానంగా పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, భీమవరం ఎమ్మెల్యే రామాంజనేయులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ టీడీపీ నుంచి జనసేనలో చేరి ఎమ్మెల్యే సీట్లు పొందారని చెబుతున్నారు. ఇదే లిస్టులో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి టీడీపీ నుంచి బీజేపీలోకి వెళ్లినట్లుగా చూపుతున్నారు. ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ ద్వారా మొదలైన దిగుమతి రాజకీయాలు ఎందరికి పదవీ యోగం ప్రసాదిస్తుందో చూడాల్సివుందని అంటున్నారు.

# విశాఖ మేయర్ పీఠంపై తెర పైకి బాలయ్య కూతురి పేరు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విశాఖపట్నం మేయర్ పదవికి ప్రత్యేక గుర్తింపు ఉంది. గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నగర ప్రాధాన్యం, భారీ బడ్జెట్ కారణంగా ఈ పదవిని దక్కించుకోవాలనిరాజకీయ నాయకులు ఆసక్తి చూపుతుంటారు. తాజాగా మేయర్ పదవికి మహిళా రిజర్వేషన్ ఖరారైనట్లు ప్రచారం జరగడంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. అధికార కూటమితో పాటు వైఎస్సార్‌సీపీ కూడా బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నట్లు చర్చ సాగుతోంది. ముఖ్యంగా టీడీపీకి చెందిన ప్రముఖ కుటుంబాల మహిళల పేర్లు తెరపైకి రావడం ఆసక్తిని పెంచుతోంది.విశాఖ మేయర్‌పదవి మరోసారి మహిళకు దక్కనుండటంతో మహిళా నాయకుల మధ్య పోటీ పెరిగే అవకాశం కనిపిస్తోంది. 2021లో జరిగిన మేయర్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున బీసీ వర్గానికి చెందిన గొలగాని హరివెంకట కుమారి బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు కూడా మహిళా అభ్యర్థికే అవకాశం ఉండటంతో పార్టీలు సామాజిక సమీకరణాలు, రాజకీయ బలాబలాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.ఈ క్రమంలో నందమూరి తేజస్విని పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఆమె సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండో కుమార్తె. విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ సతీమణి కూడా.



రాజకీయంగా ప్రభావం ఉన్న కుటుంబానికి చెందిన ఆమెను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టవచ్చనే ప్రచారం సాగుతోంది. గతంలో భీమిలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2029 ఎన్నికల్లో పోటీ చేస్తారనే ఊహాగానాలు కూడా వినిపించాయి. అయితే మేయర్ పదవికి పోటీ చేసే విషయంలో ఆమె ఆసక్తి, పార్టీ నిర్ణయం ఏమిటన్నది ఇంకా స్పష్టతకు రాలేదు. ఆమె పేరు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చకు పరిమితమైంది.మరోవైపు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ సతీమణి లావణ్య పేరు కూడా వినిపిస్తోంది. ఆమెకు అవకాశం దక్కుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. విశాఖ టీడీపీ అధ్యక్షుడు పట్టాభిరాం సతీమణి పేరును కూడా కొందరు ప్రస్తావిస్తున్నారు. జనసేన నుంచి పెద్దిశెట్టి ఉషశ్రీ, ఉత్తర నియోజకవర్గానికి చెందిన ఉషా కిరణ్ పేర్లు చర్చలో ఉన్నాయి. బీజేపీ నుంచి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కుటుంబానికి చెందిన మహిళ పోటీ చేస్తారా అన్నది కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది.వైఎస్సార్‌సీపీ తరఫున మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ పేరు వినిపిస్తున్నప్పటికీ, ఆమె పోటీపై స్పష్టత లేదు. పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి పేరు కూడా ప్రచారంలో ఉంది. మాజీ ఎమ్మెల్యేల కుటుంబాల నుంచి కొత్త అభ్యర్థులు తెరపైకి వచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేం.మొత్తంగా విశాఖ మేయర్ పీఠం కోసం ప్రధాన పార్టీల్లో ఇప్పటి నుంచే కసరత్తు మొదలైనట్లు కనిపిస్తోంది. అయితే ప్రచారంలో ఉన్న పేర్లలో ఎవరికి పార్టీలు అవకాశంకల్పిస్తాయన్నది అధికారిక ప్రకటనల తర్వాతే తేలనుంది. సామాజిక సమీకరణాలు, రాజకీయ పలుకుబడి, స్థానిక నాయకుల మద్దతు ఈ ఎంపికలో కీలకంగా మారే అవకాశం ఉంది.

# మూడేళ్ల- వేల కోట్ల రూపాయల టర్నోవర్

**హైదరాబాద్ అక్టోబరు 14 :** తెలంగాణ రాజకీయాల్లో, పరిపాలనా యంత్రాంగంలో అత్యంత కీలకమైన రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన రాఘవ ప్రాజెక్ట్స్ వ్యాపార దూకుడు ఇప్పుడు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. 1991లో ప్రారంభమైన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ దశాబ్దాల పాటు కేవలం ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు, బ్రిడ్జిలు, జాతీయ రహదారుల కాంట్రాక్టులకే పరిమితమైన సంస్థ. అలాంటి సంస్థ అకస్మాత్తుగా హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో అత్యంత ఖరీదైన గగనతల నిర్మాణాలను శాసించే స్థాయికి ఎదగింది. ఇది సాధారణ వ్యాపార వృద్ధిగా ఎవరూ చూడలేకపోతున్నారు. మూడేళ్ల కిందట రియల్ ఎస్టేట్ మార్కెట్లో ఒక చిన్నపాటి ఉనికి మాత్రమే ఉన్న కుటుంబ వ్యాపారం.. నేడు ఏకంగా వేల కోట్ల రూపాయల టర్నోవర్‌తో మెగా ప్రాజెక్టులను ఒకదాని వెంట ఒకటి ఎలా ప్రారంభిస్తోందన్న ప్రశ్నలు ఇప్పుడు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.సరిగ్గా మూడేళ్ల వెనక్కి వెళ్లి చూస్తే.. 2022–23 నాటికి హైదరాబాద్ ప్రైమ్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో రాఘవ సంస్థ పేరు కేవలం ఇతర బిల్డర్లతో చిన్నపాటి జాయింట్ వెంచర్లలో తప్ప స్వతంత్రంగా ఎక్కడా పెద్దగా వినిపించలేదు. రాయదుర్గం సమీపంలో మొదలుపెట్టిన ఐరిస్ బై రాఘవ స్కై-విల్లా ప్రాజెక్ట్ ఒక్కటే వారి ఖాతాలో ఉన్న ఏకైక హై–ఎండ్ ప్రాజెక్ట్. కానీ, గత రెండున్నర మూడేళ్ల వ్యవధిలో.. మరీ ముఖ్యంగా రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో చక్రం తిప్పే స్థాయికి చేరిన తర్వాత ఈ రియల్ ఎస్టేట్ గ్రాఫ్ రాకెట్ వేగంతో దూసుకెళ్లింది. ఆయన కుమారుడు హర్ష రెడ్డి, సోదరుడు ప్రసాద్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న సంస్థ.. అకస్మాత్తుగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్, తెల్లాపూర్, కొల్లూరు వంటి అల్ట్రా–లగ్జరీ హబ్‌లలో ఏకధాటిగా అరడజనుకు పైగా మెగా ప్రాజెక్టులను మార్కెట్లోకి వదలింఈ స్వల్ప వ్యవధిలోనే తెల్లాపూర్‌లో 8.2 ఎకరాల్లో 36 అంతస్తుల వేవ్ , కొల్లూరులో కోట్ల రూపాయల విలువైన లగ్జరీ విల్లా ప్రాజెక్ట్ సేజ్ , నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 60 అంతస్తులకు పైగా ప్లాన్ చేసిన భారీ టవర్ల సింక్, అదే ప్రాంతంలో 63 అంతస్తుల ట్విన్ టవర్ల నోవా , కోకాపేట్ ప్రైమ్ జోన్‌లో 9.4 ఎకరాల్లో 58 అంతస్తుల నాలుగు స్కైస్క్రాపర్లతో కూడిన లింక్ వంటి భారీ వెంచర్లు వరుసకట్టాయి. హైదరాబాద్‌లోనే అత్యంత ఖరీదైన ప్రాంతాలుగా పేరుగాంచిన కోకాపేట్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లలో ఒక్కో ఎకరం ధర వంద కోట్ల రూపాయలకు పైగా పలుకుతుంటే.. పదుల కొద్దీ ఎకరాల భూములను సమీకరించేందుకు వేల కోట్ల మూలధనం ఎక్కడి నుంచి వచ్చిందన్నది ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న. దశాబ్దాలుగా రియల్ ఎస్టేట్ రంగంలో పాతుకుపోయిన దిగ్గజ డెవలపర్లు సైతం ఒక్కో మెగా ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి ఆచితూచి అడుగులు వేస్తుంటే.. రాఘవ గ్రూప్ మాత్రం ఏకంగా 60 అంతస్తుల ఆకాశహర్మ్యాలను లెక్కలేనన్ని నిర్మించే స్థాయికి ఎలా చేరింది? అన్నది సగటు ప్రజలకు వచ్చే సందేహం.

అంతేకాకుండా, అంతస్తుల అనుమతులు, కాలుష్య నియంత్రణ మండలి క్లియరెన్సులు, రెరా ఆమోదాలు, మున్సిపల్ శాఖ నుంచి 60 అంతస్తుల ఎత్తుకు సంబంధించిన ప్రత్యేక జివోలు ఇంత శరవేగంగా ఎలా మంజూరవుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వంలో ఉన్నత హోదా, భూములు–లేఅవుట్లను నియంత్రించే రెవెన్యూ, మున్సిపల్ అధికార యంత్రాంగంపై ఉన్న పట్టు వల్లే ఈ అనుమతులు క్షణాల్లో దూసుకుపోతున్నాయా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో క్లియరెన్సుల కోసం సాధారణ బిల్డర్లు ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితులు ఉన్న వేళ.. కేవలం ఒకే ఒక్క గ్రూప్‌కు చెందిన భారీ ప్రాజెక్టులకు మాత్రం రెడ్ కార్పెట్ ఎలా పరుస్తున్నారన్న దానికి సమాధానం అందరికీ తెలిసే ఉంటుంది.

# ఏళ్ల చంద్రబాబు అనుభవానికి పవన్ పరీక్ష.. 40 శాతం లెక్క ఇదే..!

స్థానిక ఎన్నికలలో కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు సరికొత్త రాజకీయానికి తెరతీస్తోందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా 50 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థత, సహనాన్ని పరీక్షించేలా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యవహార శైలి ఉందని అంటున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి కోసం తాము తగ్గామని చెబుతున్న పవన్.. ఇప్పుడు టీడీపీ ఆ మేరకు తగ్గాల్సిందేనని సంకేతాలు పంపుతున్నట్లుగా చెబుతున్నారు. జనసేన బలాబలాలతో సంబంధం లేకుండా మొత్తం పదవుల్లో 40 శాతం వాటా అడగడం, ఆ విషయాన్ని బహిర్గతం చేయడం ద్వారా అవసరమైతే ఒంటరి పోటీకి రెడీ అన్నట్లుగా జనసేన వైఖరి ఉందని అంటున్నారు. దీంతో కూటమిలో పొత్తు లెక్కలు క్షణక్షణానికి ఉత్కంఠ పెంచేస్తున్నాయని అంటున్నారు.స్థానిక ఎన్నికల్లో తమకు 40 శాతం సీట్లు ఇవ్వాలని పట్టుబడుతున్న జనసేన, 40 శాతం వాటా తమ హక్కుగా భావిస్తోందని చెబుతున్నారు. దీంతో ఒక్కసీటు తగ్గినా కుదరదు అన్నట్లుగా జనసేన అధినేత సంకేతాలు పంపుతున్నారని అంటున్నారు. ఈ కారణంగా సీట్ల పంచాయితీపై పీటముడి ఉత్కంఠకు గురిచేస్తోందని చెబుతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఒత్తిడికి గురిచేసి తన మాట నెగ్గించుకునేలా పవన్ ఆలోచన ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి సైతం మిత్రపక్షంపై మెతక వైఖరితో ఉండటం వల్ల టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయని అంటున్నారు. 40 శాతం వాటా సీట్లు అడుగుతున్న జనసేన మళ్లీ ఆయా సీట్లలో పోటీకి తమ పార్టీ నేతలనే తీసుకోవడం ఏం రాజకీయమో కూడా అర్థం కావడం లేదని టీడీపీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

**ముఖ్యమంత్రిని ఒత్తిడిక గురిచేసి..**

సీట్ల సర్దుబాటులో తన మాట నెగ్గించుకోవడమనే ఏకైక లక్ష్యంతో డిప్యూటీ సీఎం పవన్ పావులు కదుపుతున్నట్లుగా చెబుతున్నారు. ఇందుకు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుపైనే తన అస్త్రాలు ప్రయోగిస్తున్నట్లుగా అనుమానిస్తున్నారు. పవన్ విషయంలో టీడీపీ అగ్రనేత చంద్రబాబుతోపాటు యువనేత లోకేశ్ కృతజ్ఞతాభావంతో ఉండటాన్ని పవన్ తనకు అనుకూలంగా మలుచుకున్నారని అంటున్నారు. అందుకే తాను కోరుతున్న సీట్ల విషయాన్ని బయటపెట్టి కూటమిలో ఇతర పక్షాలను ఒత్తిడికి లోను చేశారని అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తమ కోసం తగ్గినట్లు చెబుతున్న పవన్, తన పార్టీకి ఉన్న వాస్తవ బలాన్ని ఇప్పుడు పరిగణనలోకి తీసుకోకపోవడంపైనే అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ అడిగిన అన్ని సీట్లు ఇచ్చినా, కొన్నిచోట్ల సమర్థులైన నేతలు లేక తమ పార్టీ నుంచి నాయకులను చేర్చుకుని పోటీకి పెట్టిన విషయాన్ని మరచిపోకూడదని కొందరు టీడీపీ నాయకులు గుర్తు చేస్తున్నారు. కానీ, పవన్ మాత్రం ఇప్పుడు గతాన్ని వదిలేసి అదే పద్ధతిలో ఎక్కువ సీట్లు తీసుకోవడమే కాకుండా, తమ పార్టీ నేతలను దిగుమతి చేసుకునే వ్యూహాన్ని అమలు చేస్తున్నారని చెబుతున్నారు. దీనివల్ల క్షేత్రస్థాయిలో తన పార్టీని బలోపేతం చేసుకోవడంతోపాటు స్థానిక సంస్థల్లో జన సేన భాగస్వామ్యం పెంచుకోవాలనే ఎత్తుగడను అమలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. నిజానికి కూటమిగా ఉన్నప్పుడు పార్టీల ఓట్ల శాతం ఆధారంగా సీట్ల పంపిణీ ఉంటుందని అంటున్నారు. కానీ, జనసేన మాత్రం తమ పార్టీ ఓటింగుతో సంబంధం లేకుండా బలంగా ఉన్నామని, కూటమిలో ప్రధాన పార్టీ టీడీపీతో సమానంగా వాటా కావాలని కోరుకోవడంపైనే పరిశీలకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇక కూటమిగా చర్చలకు కూర్చొన్న సమయంలో ఎక్కడో ఒక చోట ఏకాభిప్రాయానికి రావాల్సివుండగా, పవన్ మాత్రం మొండి పట్టుదలతో తాడోపేడో తేల్చేసుకుందాం.. అన్న స్థాయికి చర్చల వాతావరణాన్ని తీసుకువెళ్లడం కూడా రాజకీయంగా వేడిపుట్టిస్తోందని అంటున్నారు. రాష్ట్రంలో 123 పట్టణ స్థానిక సంస్థలు ఉండగా, 6 మేయర్, 38 మున్సిపల్ చైర్మన్ పదవులను కోరుతున్న జనసేన ఒక్క స్థానం కూడా వదులుకోలేమని చెప్పడం ద్వారా ధృడమైన వైఖరి తీసుకున్నట్లుగా సంకేతాలు పంపుతోందని అంటున్నారు.

ఆర్యాద్వి **సంపాదకీయం** Editorial




ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలో తేలిక పాటి వానలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించంది. అయితే ఎక్కువ ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ లో పొడి వాతావరణం ఉంటుందని చెప్పింది. అధిక ఉష్ణోగ్రతలు పగటి వేళ నమోదయ్యే అవకాశముందని చట?పింది. ఎండతో కూడిన వాతావరణం ఉండే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని, అనంతరం అది వాయుగుండంగా బలపడుతుందని అంచనా వేసింది.అయితే దీనిపై ఇంకా అధికారిక సమాచారం మాత్రం వాతావరణ శాఖ నుంచి వెలువడలేదు. ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో వానలు మొహం చాటేశాయి. దీంతో పాటు ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి.

## వేసవిని తలపిస్తున్న అక్టోబరు..

# ఇది ఎండాకాలమేనా?

గతంలో ఎన్నడూ లేని విధంగా హీట్ వేవ్స్ కొనసాగుతున్నాయి. ఉక్కపోత తో పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వేసవిని తలపిస్తున్న ఎండలతో ప్రజలు అల్లాడి పోతున్నారు.

**ఏపీలో గరిష్ట ఉష్ణోగ్రతలు...**

ఆంధ్రప్రదేశ్ లో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు చెప్పిన దాని ప్రకారం ఈ నాలుగు రోజుల్లోనే దాదాపు 37 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రధానంగా అమరావతి, విజయవాడ, గుంటూరులలో ఉష్ణోగ్రతలు గణనీయంగా నమోదవుతున్నాయి. సుమారు 32 డిగ్రీల నుంచి 33డిగ్రీల వరకు ఉంటున్నాయి. తెల్లవారు జామున మాత్రం స్వల్ప పొగమంచు లేదా పొడి వాతావరణం కనిపిస్తుంది.తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోనూ ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నెల వరకూ ఇదే రకమైన ఎండల తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఇది పూర్తిగా ఎల్ నినో ప్రభావం వల్లనే అధిక ఉష్ణోగ్రతలు, హాట్ వేవ్స్ ఎక్కువగా ఉన్నాయి. పగటి వేళ అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని కూడా అధికారులు కోరుతున్నారు.

**తెలంగాణలో నేడు పొడి వాతావరణం...**

తెలంగాణలో నేడు వాతావరణం పొడిగా ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే అక్కడకక్కడ తేలికపాటి జల్లులు పడే అవకాశ ముందని చెప్పారు.

తెలంగాణలోని అన్ని జిల్లాల్లో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ లోనూ గరిష్టంగా టెంపరేచర్స్ నమోద వుతున్నాయని చెబుతున్నారు. హైదరాబాద్ లో పగటి వేళ దాదాపు 32 డిగ్రీల నుంచి 33 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. , 21 డిగ్రీల నుంచి కనిష్ఠ ఉష్ణో గ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. పొడి వాతావరణం ఉంటుందని చెప్పింది. ఇతర ప్రాంతాలైన వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్‌లలో ఎండలు కాసే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు సుమారు 30 డిగ్రీల నుంచి నుంచి 35 డిగ్రీల వరకు నమోదుకావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే తాగు, సాగు నీరు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

---

**జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజీపడే అవకాశాలు కనిపించడం లేదు. తాము శాసనసభ ఎన్నికల్లో త్యాగం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులకు పదవులు దక్కాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అందులో భాగంగానే జనసేనకు ఆరు కార్పొరేషన్ మేయర్ పదవి, 26 మున్సిపాలిటీలలో ఛైర్మన్ పదవులు ఇవ్వాలని పట్టుబడుతున్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ కూటమిలో భాగంగా 35శాతం స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తోందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గత సాధారణ ఎన్నికల్లో ప్రభుత్వం ఏర్పాటు కోసం తాము ఎన్నో త్యాగాలు చేశామని, అందువల్ల ఈ స్థానిక ఎన్నికల్లో జనసేనకు తగిన ప్రాధాన్యత, భాగస్వామ్యం దక్కాలని పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పవన్ కళ్యాణ్ జరిపిన ప్రత్యేక భేటీలో సీట్ల సర్దుబాటుపై ప్రాథమిక ప్రతిపాదనలు అందించారు. పొత్తుల ప్రకారం జనసేన ఆశిస్తున్న సీట్ల వాటా వివరాలు భారీగానే ఉన్నాయి.**




**జనసేన ఆశిస్తున్న సీట్ల వాటా ఇదే...**

మొత్తం స్థానాల వాటా దాదాపు 35శాతం స్థానాలు ఉండాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. అప్పుడే జనసేనకు తగిన న్యాయం జరిగినట్లవుతుందని భావిస్తున్నారు. తాము అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన త్యాగాన్ని గుర్తించి ఇప్పుడు తెలుగు దేశం పార్టీ త్యాగం చేయాల్సిన అవసరం నొక్కి చెబుతున్నారు. తాము బలమున్న చోట మాత్రమే సీట్లు అడుగుతున్నామ ని, బలహీనంగా ఉండే చోట అడగట్లేదని కొంత కటువుగానే చెప్పి నాదెండ్ల మనోహర్ చేత రాయబారం పంపారు. ఇందులో రాజీపడితే తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నాయకత్వం పైనే జనసైనికులకు అపనమ్మకం ఏర్పడుతుందని, మూడు పార్టీలు కలసి ఉంటేనే వచ్చే ఎన్నికల్లో గెలుపు సాధ్యమవుతుందని జనసేన నేతలు పదే పదే గుర్తు చేస్తున్నారు. తాము కూడా రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో బలపడాలంటే ఈ అవకాశాన్ని వదులుకునేందుకు సిద్ధంగా లేమని కూడా పవన్ కల్యాణ్ చెప్పి పంపినట్లు తెలిసింది. అయితే దీనికి ఎంత వరకూ టీడీపీ నాయకత్వం అంగీకరిస్తుందన్న ప్రశ్న కు మాత్రం ఇంకా సమాధానం రాలేదు.

**పవన్ కళ్యాణ్ వ్యూహం మేరకు...**

జనసేన ఆరు నుంచి ఎనిమిది మేయర్ పదవులను, 26 మున్సిపాలిటీలను కావాలని గట్టిగా వత్తిడి తెస్తోంది. మున్సిపల్ ఛైర్మన్ పదవులు దాదాపు 40 స్థానాలు అడగాలని తొలుత అడగాలనుకున్నా చివరకు 26 స్థానాలకు మాత్రమే పరిమితమయింది. వార్డు సభ్యుల కౌన్సిలర్/కార్పొరేటర్ స్థానాలు సుమారు 1,800 సీట్లు అడుగుతుంది. 2014, 2024 ఎన్నికల్లో కూటమి విజయం కోసం జనసేన ఎంతో నిస్వార్థంగా పని చేసిందని, సీట్లను కూడా వదులుకుందని పవన్ గుర్తుచేశారు. కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో జనసేన శ్రేణులకు సముచిత గౌరవం దక్కాలని కోరుతున్నారు.కేవలం ఒకే ఫార్ములా కాకుండా, స్థానిక పరిస్థితులు, ఆయా ప్రాంతాల్లో పార్టీకి ఉన్న సంస్థాగత బలాన్ని బట్టి సీట్ల కేటాయింపు జరగాలని ప్రతిపాదించారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా జనసేన పార్టీ ఇప్పటికే ప్రత్యేక కో-ఆర్డినేషన్ కమిటీలు, అడహాక్ కమిటీలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తోంది.

మరి చివరకు జనసేన ఎన్ని సీట్లు సాధిస్తుందన్నది ఇప్పుడు ప్రశ్నగానే ఉంది. అడిగినవన్నీ కాకపోయినా కొన్ని తగ్గించయినా టీడీపీ తమ ప్రతిపాదనకు అంగీకరిస్తుందని పవన్ నమ్మకంతో ఉన్నారు. జనసేన ఏలూరు, అనంతపురం, మచిలీపట్నం, విజయవాడ, తిరుపతి, కాకినాడ మేయర్ పీఠాలను తమకే కేటాయించాలని పవన్ కళ్యాణ్ పార్టీ పట్టుబడుతోంది. మరి ఎన్ని దక్కుతాయన్నది రానున్న కాలంలో తేలనుంది.

**రచయితలకు ఆహ్వానం!**

మీ ఆలోచనలకు అక్షరరూపం ఇవ్వండి..

మీ రచనలు, కథలు, కవితలు, వ్యాసాలు, సామాజిక అంశాలపై మీ అభిప్రాయాలను ఆర్యాద్వి పత్రిక ద్వారా పాఠకులకు చేరవేయండి.

మీ రచనలకు మా వేదికపై ప్రత్యేక స్థానం కల్పిస్తాం.

ఆసక్తి ఉన్న రచయితలు తమ రచనలను మాకు పంపించండి




పంపాల్సిన చిరునామా:

వాట్సాప్ నంబర్:

9912456573

# ఆస్ట్రేలియా పర్యటనకు ఇంగ్లండ్ జట్లు ప్రకటన

**లండన్, అక్టోబరు 13 :** పాకిస్థాన్‌తో స్వదేశంలో జరిగిన టెస్టు సిరీస్‌లో ఘన విజయం సాధించిన ఇంగ్లండ్ జట్టు ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతోంది. నవంబరులో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌ల కోసం ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) జట్లను ప్రకటించింది. రెండు ఫార్మాట్లలోనూ హ్యారీ బ్రూక్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్‌ల కోసం సెలెక్టర్లు వేర్వేరుగా జట్లను ఎంపిక చేశారు.ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో పేసర్ జోఫ్రా ఆర్చర్‌కు చోటు దక్కింది. గాయం నుంచి కోలుకున్న జాకబ్ బెథెల్ వన్డే, టీ20 రెండు జట్లలోనూ స్థానం సంపాదించాడు. మరోవైపు యువ ఆటగాళ్లు ఎడీ జాక్, థామస్ రే తొలిసారి టీ20 జట్టులోకి ఎంపికయ్యారు. అయితే, శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న ఇంగ్లండ్ విధ్వంసక ఓపెనర్ జోస్ బట్లర్ ఈ పర్యటనకు దూరమయ్యాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య నవంబరు 13న పెర్త్‌లో తొలి వన్డే




జరగనుంది. నవంబరు 15న అడిలైడ్ ఓవల్‌లో రెండో వన్డే, నవంబరు 18న మూడో వన్డే నిర్వహించనున్నారు. అనంతరం నవంబరు 21 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో రెండు ఫార్మాట్లలోనూ రాణించి సిరీస్‌లను కైవసం చేసుకోవాలని ఇంగ్లండ్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇంగ్లండ్ వన్డే జట్టు: హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జాకబ్ బెథెల్, జో రూట్, హెన్రీ క్రొకొంబె, సామ్ కరన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, జోష్ టంగ్, జోఫ్రా ఆర్చర్, సోనీ బేకర్, టామ్ బ్యాంటన్.

ఇంగ్లండ్ టీ20 జట్టు: హ్యారీ బ్రూక్ (కెప్టెన్), టామ్ బ్యాంటన్, జాకబ్ బెథెల్, జేమ్స్ కోల్స్, జోర్డన్ కాక్స్, హెన్రీ క్రొకొంబె, సామ్ కరన్, లియామ్ డాసన్, అనేరిన్ డొనాల్డ్, ఎడీ జాక్, విల్ జాక్స్, జేమీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, థామస్ రే, ఫిల్ సాల్ట్, ల్యూక్ వుడ్.

# దక్షిణాఫ్రికాపై ఆసీస్ ఘన విజయం

**డర్బన్, అక్టోబరు 13 :** ప్రపంచ టెస్టు ఛాంపియన్ దక్షిణాఫ్రికాకు సొంతగడ్డపై భారీ ఎదురుదెబ్బ తగిలింది. గత రెండేళ్లుగా స్వదేశంలో టెస్టుల్లో ఓటమి ఎరుగని సఫారీ జట్టుకు ఆస్ట్రేలియా బ్రేక్ వేసింది. డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ మైదానంలో జరిగిన తొలి టెస్టులో ఆసీస్ 214 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నాలుగో ఇన్నింగ్స్‌లో జోష్ హేజిల్‌వుడ్ ఆరు వికెట్లతో చెలరేగడంతో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ కుప్పకూలింది. ఎడెన్ మార్క్‌రమ్ (75) అర్ధశతకంతో పోరాడినా జట్టును ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయాడు. ఆస్ట్రేలియా నిర్దేశించిన 421 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఐదో రోజు ఆట ప్రారంభానికి దక్షిణాఫ్రికాకు ఇంకా 319 పరుగులు అవసరమయ్యాయి. చేతిలో ఆరు వికెట్లు ఉండటంతో గెలుపుపై ఆశలు పెట్టుకున్న సఫారీలకు ఆసీస్ బౌలర్లు గట్టి షాకిచ్చారు. వియాన్ మల్డర్ (29)ను హేజిల్‌వుడ్ ఔట్ చేయగా, కైలీ వెర్రియన్ (1)ను మ్యాట్ రెన్‌షా పెవిలియన్‌కు పంపాడు. కీలక వికెట్లు వరుసగా పడటంతో దక్షిణాఫ్రికాపై ఒత్తిడి పెరిగింది. మార్క్‌రమ్ మాత్రం క్రీజులో నిలబడి పరుగులు సాధిస్తూ జట్టును ఆదుకునేందుకు ప్రయత్నించాడు. అతడికి మార్కో యాన్సెన్ (35) కొంతసేపు అండగా నిలిచాడు. అయితే హేజిల్‌వుడ్ ఒకే ఓవర్లో యాన్సెన్, సైమన్ హార్మర్ (0)లను ఔట్ చేయడంతో సఫారీల పతనం వేగంగా సాగింది. అప్పటివరకు 155 పరుగులకు ఐదు వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికా, ఆ తర్వాత 201 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయింది. మార్క్‌రమ్ అర్ధశతకంతో చివరి వరకు పోరాడినా ఆసీస్ బౌలర్లను నిలువరించలేకపోయాడు. కీలక సమయంలో




అతడిని మిచెల్ స్టార్క్ ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికా విజయంపై మిగిలిన ఆశలు కూడా ఆవిరయ్యాయి. చివరి వికెట్‌గా అన్రిచ్ నోర్జిని హేజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపడంతో ఆతిథ్య జట్టు రెండో ఇన్నింగ్స్ 206 పరుగుల వద్ద ముగిసింది. హేజిల్‌వుడ్ 49 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టగా, రెన్‌షా రెండు వికెట్లు సాధించాడు.

కింగ్స్‌మీడ్ మైదానంలో ఆస్ట్రేలియాకు ఇది వరుసగా నాలుగో టెస్టు విజయం. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబ బవుమాకు స్వదేశంలో ఎదురైన తొలి టెస్టు ఓటమి ఇదే. ఇరు జట్ల మధ్య రెండో టెస్టు అక్టోబరు 18న జరగనుంది. తొలి టెస్టులో ఎదురైన పరాజయానికి ప్రతీకారం తీర్చుకోవాలని దక్షిణాఫ్రికా భావిస్తుండగా, విజయ పరంపరను కొనసాగించాలని ఆస్ట్రేలియా లక్ష్యంగా పెట్టుకుంది.




# హేజిల్‌వుడ్ దెబ్బకు దక్షిణాఫ్రికా విలవిల

**డర్బన్, అక్టోబరు 13 :** ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో దక్షిణాఫ్రికా ఓటమి అంచున నిలిచింది. ప్రత్యర్థి నిర్దేశించిన 421 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆతిథ్య జట్టు బ్యాటర్లు వరుసగా వికెట్లు కోల్పోతున్నారు. నాలుగో రోజు నుంచి పట్టుదలగా ఆడుతున్న ఎడెన్ మార్క్‌రమ్ (75 నాటౌట్) ఒంటరి పోరాటం చేస్తున్నా, మరోవైపు సహకరించే బ్యాటర్లు లేకపోవడంతో జట్టు కష్టాల్లో పడింది. ఐదో రోజు తొలి సెషన్‌లో ఆసీస్ బౌలర్లు విజృంభించడంతో దక్షిణాఫ్రికా విజయావకాశాలు మరింత సన్నగిల్లాయి. మార్క్‌రమ్ క్రీజులో పాతుకుపోయి పరుగులు సాధించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఆస్ట్రేలియా బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ కీలక దెబ్బ కొట్టాడు. అప్పటికే మూడు వికెట్లు తీసిన అతడు, ఒకే ఓవర్లో మార్కో యాన్సెన్ (35), సైమన్ హార్మర్ (0)లను పెవిలియన్‌కు పంపాడు. అంతకుముందు కైలీ వెర్రియన్ (1)ను రెన్‌షా ఔట్ చేయడంతో దక్షిణాఫ్రికాపై ఒత్తిడి పెరిగింది. ఐదు వికెట్ల ఘనత సాధించిన హేజిల్‌వుడ్.. ఆసీస్ విజయానికి మార్గం సుగమం చేశాడు. ఒక దశలో 155 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికా, హేజిల్‌వుడ్ ధాటికి 201 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయింది. ప్రస్తుతం మార్క్‌రమ్‌కు జతగా కేశవ్ మహరాజ్ క్రీజులో ఉన్నాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో 200కుపైగా బంతులను ఎదుర్కొన్న మార్క్‌రమ్ అర్ధశతకంతో పోరాటాన్ని కొనసాగిస్తున్నాడు. అయితే దక్షిణాఫ్రికా విజయానికి ఇంకా 220 పరుగులు అవసరం కాగా, ఆస్ట్రేలియా రెండు వికెట్లు తీస్తే విజయం సాధిస్తుంది. పరిస్థితులను చూస్తే ఆసీస్ గెలుపు దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాఫ్రికా ఓటమిని తప్పించుకోవాలంటే మార్క్‌రమ్ అసాధారణ ఇన్నింగ్స్ ఆడటంతోపాటు చివరి వికెట్ల నుంచి గట్టి సహకారం లభించాల్సి ఉంది.

# భువీకి జట్టులో చోటు.. అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 13 :** భారత సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ నాలుగేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. ఈ నెల 22 నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న ఐదు టీ20ల సిరీస్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అతడిని ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ భువనేశ్వర్‌పై ప్రశంసలు కురిపించాడు. తిరిగి జాతీయ జట్టులోకి రావాలనే లక్ష్యంతో కాకుండా, తన ఆటపై దృష్టి పెట్టి ముందుకు సాగడం వల్లే అతడికి ఈ అవకాశం దక్కిందని పేర్కొన్నాడు. భువనేశ్వర్ కుమార్ తిరిగి భారత జట్టులోకి రావాలని ప్రత్యేకంగా ప్రణాళికలు వేసుకుని ఉండకపోవచ్చని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. జాతీయ జట్టులో చోటు కోసం ఆరాటపడకుండా, తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగాడని తెలిపాడు. ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున మెరుగ్గా ఆడటంపైనే దృష్టి పెట్టాడని వివరించాడు. భువీకి ఇప్పుడు భారత జట్టులో చోటు దక్కడం అతడి కృషికి లభించిన ప్రతిఫలమని అశ్విన్ పేర్కొన్నాడు. అయితే ఆ ఫలితం కోసం అతడు ప్రత్యేకంగా వెతుక్కుంటూ వెళ్లలేదని, తన పని తాను చేసుకుంటూ పోయాడని చెప్పాడు. చివరకు




అతడి ప్రదర్శనే జాతీయ జట్టులోకి తిరిగి వచ్చే అవకాశాన్ని తెచ్చిపెట్టిందని ప్రశంసించాడు.యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ ప్రతిభపైనా అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. అతడు అసాధారణ ప్రతిభావంతుడని, క్రికెట్ అతడి రక్తంలోనే ఉందని వ్యాఖ్యానించాడు. వైభవ్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందనడంలో సందేహం లేదని పేర్కొంటూనే, అవకాశాల కోసం ఓపికగా ఎదురుచూడటం కూడా ముఖ్యమని సూచించాడు. ప్రస్తుతం సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా ఆడుతున్న నేపథ్యంలో వైభవ్ తనకు వచ్చే అవకాశాల కోసం ఎదురుచూస్తూ ఆ సమయాన్ని ఆస్వాదించాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ప్రతిభ ఉన్నంత మాత్రాన వెంటనే అవకాశాలు వస్తాయని భావించకూడదని తెలిపాడు. సంజు శాంసన్ కెరీర్‌ను ఉదాహరణగా ప్రస్తావించిన అశ్విన్.. అతడు జాతీయ జట్టులో నిలకడగా అవకాశాలు పొందేందుకు చాలా కాలం ఎదురుచూడాల్సి వచ్చిందని గుర్తుచేశాడు. ఒకప్పుడు పరిమితంగా వచ్చిన అవకాశాలు, ఆ తర్వాత వరుసగా లభించాయని వివరించాడు. ఏళ్ల తరబడి ఎదురుచూసిన అవకాశాలు ఒకే టీ20 ప్రపంచకప్ సమయంలో లభించాయని పేర్కొన్నాడు. క్రికెట్‌లో ప్రతిభతోపాటు సహనం కూడా అవసరమని అశ్విన్ చెప్పాడు. సరైన సమయం వచ్చినప్పుడు అవకాశాన్ని అందిపుచ్చుకోవడమే కీలకమని యువ ఆటగాళ్లకు సూచించాడు. భువనేశ్వర్ పునరాగమనం, సంజు శాంసన్ ప్రయాణం యువ క్రికెటర్లకు మంచి ఉదాహరణలని ఆయన వ్యాఖ్యల సారాంశం.




# వెస్టిండీస్ ఆటగాళ్లకు ఐసీసీ మందలింపు

**దుబాయ్, అక్టోబరు 13:** భారత్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు విజయం సాధించినప్పటికీ, ఆ జట్టు ఆటగాళ్లు రోవ్‌మన్ పావెల్, షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్‌లకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నుంచి మందలింపు ఎదురైంది. మైదానంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు ఇద్దరికీ ఒక్కొక్క డీమెరిట్ పాయింట్ విధించినట్లు సమాచారం. అక్టోబరు 9న రాంచీలో భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ సందర్భంగా వెస్టిండీస్ కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ బ్యాట్‌తో బంతిని బాదిన ఘటనను ఐసీసీ పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అలాగే బ్యాటర్ షెర్ఫేన్ రూథర్‌ఫర్డ్ అంపైర్ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన వ్యవహారంపైనా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలకు సంబంధించి పావెల్, రూథర్‌ఫర్డ్‌లను ఐసీసీ మందలించడంతో పాటు ఇద్దరికీ చెరో డీమెరిట్ పాయింట్ కేటాయించినట్లు వార్తలు వెల్లడించాయి. అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆటగాళ్లు ఐసీసీ ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. మైదానంలో అనుచిత ప్రవర్తన, అంపైర్ల నిర్ణయాలపై అసహనం వ్యక్తం చేయడం వంటి ఘటనలపై నిబంధనలకు అనుగుణంగా క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. భారత్‌పై రెండో టీ20లో విజయం సాధించిన వెస్టిండీస్‌కు ఈ పరిణామం ఎదురైంది. అయితే ఈ చర్యలపై పూర్తి వివరాలు, అధికారిక ప్రకటనకు సంబంధించిన సమాచారం స్పష్టంగా అందుబాటులోకి రావాల్సి ఉంది.

# టీమిండియాలోకి ఔకిబ్ నబీ..

## కారు కొనుగోలుపై చర్చ!

**గువాహటి, అక్టోబరు 13 :** జమ్మూకశ్మీర్‌కు చెందిన యువ క్రికెటర్ ఔకిబ్ నబీ భారత జట్టు తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. భారత్, వెస్టిండీస్ మధ్య జరిగిన వన్డే సిరీస్‌లో భాగంగా గువాహటిలోని బర్సాపరా క్రికెట్ స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో టీమిండియా తరఫున తొలి మ్యాచ్ ఆడాడు. భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ చేతుల మీదుగా జాతీయ జట్టు టోపీని అందుకున్నాడు. దీంతో జమ్మూకశ్మీర్ నుంచి భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన మూడో క్రికెటర్‌గా నిలిచాడు. గతంలో పర్వేజ్ రసూల్, ఉమ్రాన్ మాలిక్ ఈ ఘనత సాధించారు. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన ఔకిబ్ నబీకి సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియోలో అతడు ఓ కార్ల ప్రదర్శనశాలలో హ్యుందాయ్ కారులో కూర్చొని కనిపించాడు. దీంతో నబీ కొత్త కారు కొనుగోలు చేశాడంటూ పలువురు అభిమానులు ఊహాగానాలు చేస్తున్నారు. అయితే, అతడు నిజంగానే కారును కొనుగోలు చేశాడా? అనే విషయంపై స్పష్టమైన సమాచారం లేదు. భారత జట్టులో చోటు దక్కించుకున్నప్పటికీ, తొలి వన్డేలో నబీకి కఠిన పరీక్ష ఎదురైంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై బౌలింగ్ చేసిన అతడు 8.4 ఓవర్లలో 84 పరుగులు సమర్పించుకున్నాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి మ్యాచ్ కావడంతో అతడిపై అంచనాలు నెలకొన్నప్పటికీ, బౌలింగ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. భారత వన్డే జట్టుకు ఎంపిక కావడంతో నబీ ఇటీవల జరిగిన ఇరానీ కప్ మ్యాచ్‌కు జమ్మూకశ్మీర్ తరఫున అందుబాటులో లేకపోయాడు. ఆ మ్యాచ్‌లో జమ్మూకశ్మీర్ జట్టు రెస్ట్ ఆఫ్ ఇండియా చేతిలో 167 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. 2025-26 రంజీ ట్రోఫీ సీజన్‌లో ఔకిబ్ నబీ అద్భుతంగా రాణించాడు. ఏకంగా 60 వికెట్లు పడగొట్టి జమ్మూకశ్మీర్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ ప్రదర్శనతో అతడికి భారత టెస్టు జట్టులోనూ అవకాశం దక్కవచ్చనే అంచనాలు ఏర్పడ్డాయి. ఆగస్టులో శ్రీలంకతో జరిగిన టెస్టు సిరీస్




కోసం ఎంపిక చేసిన భారత జట్టులోనూ నబీకి చోటు లభించింది. భారత్ ఆ సిరీస్‌ను 1-0తో గెలుచుకున్నప్పటికీ, తుది జట్టులో ఆడే అవకాశం అతడికి రాలేదు. అనంతరం ఇంగ్లాండ్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో సర్రే జట్టు తరఫున కొంతకాలం ఆడాడు. అంతర్జాతీయ స్థాయిలో తొలి మ్యాచ్ ఆడిన నబీ, రాబోయే పోటీల్లో తన బౌలింగ్‌తో ఆకట్టుకోవాల్సి ఉంది. అతడి ప్రదర్శనను భారత సెలెక్టర్లు పరిశీలించే అవకాశం ఉంది. భారత్-ఎ జట్టు న్యూజిలాండ్ పర్యటనతో పాటు రానున్న టెస్టు సిరీస్‌ల కోసం జట్ల ఎంపిక నేపథ్యంలో దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడి ప్రదర్శన కీలకం కానుంది. రంజీ ట్రోఫీలో వికెట్ల వేటతో గుర్తింపు పొందిన నబీ, భారత జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకుంటాడా అనేది ఆసక్తికరంగా మారింది.

# 'రావణుడి' గడ్డపై రామాయణ ట్రైలర్ ధమాకా!




పాన్ ఇండియా ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ విజువల్ వండర్ 'రామాయణ' విడుదలకు ఇంకా కొద్ది రోజులే మిగిలి ఉన్నాయి. నితీష్ తివారి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతగా కనిపించనున్నారు. నవంబర్ 5న సినిమా థియేటర్లలోకి రానుంది. విడుదలకు సమయం దగ్గర పడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్లను మెల్లగా మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే రెండో ట్రైలర్‌ను విడుదల చేయడం ఖరారైంది. ఈ ట్రైలర్ లాంచ్‌కు వేదిక కూడా సిద్ధమైనట్టు సమాచారం. రావణుడి పాత్రలో నటించిన కన్నడ రాకింగ్ స్టార్ యష్ సొంత గడ్డ అయిన బెంగళూరులో, గ్రాండ్ ఈవెంట్‌తో ట్రైలర్‌ను లాంచ్ చేయనున్నారని తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, సన్నీ డియోల్, అనుపమ్ ఖేర్‌వంటి దిగ్గజ తారలు కీలక పాత్రలు పోషించారు. భారతీయ ఇతిహాసాన్ని అంతర్జాతీయ స్థాయి సాంకేతికతతో తెరపైకి తీసుకురావడమే ఈ సినిమా లక్ష్యమని చిత్రబృందం చెబుతోంది. ఈ ప్రాజెక్టును రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారనే వార్త కూడా ప్రచారంలో ఉంది. సంగీతం విషయంలోనూ ప్రపంచ ప్రసిద్ధ సంగీత దర్శకులు పనిచేస్తున్నారని వినిపిస్తోంది. అందుకే అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. యష్ సొంత నేలపై జరిగే ఈ ట్రైలర్ వేడుక ఎంత ఘనంగా ఉంటుందో, రావణుడి రూపంలో ఆయన ఎలా అలరిస్తారో చూడాలని కన్నడ ప్రేక్షకులు కూడా ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఇక అధికారిక ప్రకటన కోసం వేచి చూడాల్సిందే!

## హాట్ స్టార్!




# సెట్స్‌లో సర్ప్రైజ్:

### శ్రీను వైట్లను కలిసిన పూరి జగన్నాథ్

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, యంగ్ అండ్ టాలెంటెడ్ నటి మానస వారణాసి హీరోయిన్‌గా, స్టార్ దర్శకుడు శ్రీను వైట్ల తెరకెక్కిస్తున్న అవైటెడ్ ఎంటర్‌టైనర్ 'జార్జ్ క్రిష్'. ఇటీవల వచ్చిన అనౌన్స్‌మెంట్‌తో ఈ సినిమాకు మంచి బజ్ ఏర్పడింది. ప్రస్తుతం చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇలా షూటింగ్ జోరుగా జరుగుతున్న సమయంలోనే, మరో స్టార్ దర్శకుడు పూరి జగన్నాథ్ సెట్స్‌కు వచ్చి అందరినీ సర్ప్రైజ్ చేశారు. ఈ విజిట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనికి సంబంధించిన వీడియోను శ్రీను వైట్లే స్వయంగా షేర్ చేయడంతో నెటిజన్లలో ఆసక్తి మరింత పెరిగింది.



సెట్స్‌కు వచ్చిన పూరి, శ్రీను వైట్ల మరియు చిత్ర బృందంతో కాసేపు సరదాగా ముచ్చటించారు.
ఇద్దరు స్టార్ దర్శకులు చాలాకాలం తర్వాత కలుసుకోవడం అక్కడి వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చింది. ఈ కలయికపై శ్రీను వైట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, "నా డియరెస్ట్ ఫ్రెండ్‌ను చాలా కాలం తర్వాత కలవడం సంతోషంగా ఉంది" అని తెలిపారు.
పూరి జగన్నాథ్ కూడా సంతోషం వ్యక్తం చేస్తూ, 'జార్జ్ క్రిష్' బ్లాక్‌బస్టర్ కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఇద్దరు దిగ్గజ దర్శకుల స్నేహపూర్వక కలయిక చూసి అభిమానులు కూడా ఖుషీ అవుతున్నారు. శర్వానంద్, మానస వారణాసి జంటగా వస్తున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ వచ్చే అవకాశం ఉంది.

# అందుకే.. రజనీని ఇష్టపడతాం



ఎంత స్టార్డమ్ ఉన్నప్పటికీ రజనీకాంత్ చాలా సింపుల్‌గా ఉంటారని నటి విద్యాబాలన్ అన్నారు. అలా ఉండడం వల్లే ఆయన చాలామందికి నచ్చుతారని తెలిపారు. రజనీకాంత్ ప్రధానపాత్రలో నటించిన 'జైలర్ 2' అక్టోబర్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించిన విద్యాబాలన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవాన్ని పంచుకున్నారు. "రజనీకాంత్‌నుంచి నేర్చుకోవడానికి, మన జీవితంలో అలవర్చుకోవడానికి చాలా విషయాలున్నాయి. ఆయనలో ఎలాంటి ఆర్భాటం ఉండదు. సామాన్యుడిలా ఉంటారు. ప్రేక్షకులు ఆయన్ని ఇంతగా ప్రేమించడానికి కారణం కూడా అదే. అలాంటి లెజెండ్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం నాకు ఎంతో ఆనందంగా అనిపించింది. ఏమాత్రం ఒత్తిడి లేకుండా వర్క్ చేశా. ఒకవేళ ఆందోళనగా ఉన్నా, ఆయన తన మాటలతో దాన్ని తగ్గించేస్తారు. అందరినీ చిరునవ్వుతో పలకరిస్తారు. ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ ప్రోత్సహిస్తారు" అని విద్యాబాలన్ తెలిపారు.

### సిగరెట్ సన్నివేశం భయపడ్డా..

ఇక 'జైలర్-2'లో ఒక సన్నివేశం షూట్ చేసేటప్పుడు తాను భయపడినట్లు విద్యాబాలన్ తెలిపారు. రజనీకాంత్ ముఖంపై సిగరెట్ పొగ వదిలే సీన్ గురించి మాట్లాడారు. "ఆ సన్నివేశానికి ఒక్కరోజు ముందు నాకు ఒకటిన్నర పేజీల కొత్త డైలాగులు ఇచ్చారు. ఆ డైలాగులు చెబుతూనే సిగరెట్ కూడా కాల్చాలి. దాన్ని ఎలా చేస్తానో అని భయపడ్డాను" అని నటి తెలిపారు. ఈ సీన్ షూట్ చేసేటప్పుడు విద్యా బాలన్ చేతులు వణకడం తాను గమనించానని నెల్సన్ చెప్పారు.

# రష్మిక మంచి మనసు:

### 400 కుటుంబాలకు నేషనల్ క్రష్ అండ




టాలీవుడ్‌తోపాటు ఇండియన్ సినిమా మార్కెట్‌లోనూ తనదైన ముద్ర వేసిన టాలెంటెడ్ హీరోయిన్ రష్మిక మందన్నా, త్వరలో భారీ చిత్రం 'రణబాలి'తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందడి మధ్యనే ఆమె చేసిన ఓ గొప్ప పని ఇప్పుడు అందరి మనసులనూ గెలుచుకుంటోంది. విజయ్ దేవరకొండతో వివాహం తర్వాత ఇద్దరూ కలిసి పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న సంగతి తెలిసిందే. అంతకు ముందు కూడా విజయ్ కొందరు పేద విద్యార్థులకు చదువుల్లో ఆసరాగా నిలిచారు. ఇప్పుడు రష్మిక కూడా భర్త అడుగుజాడల్లోనే నడుస్తూ, ఇప్పటివరకు బయటకు రాని ఓ విషయాన్ని బయటపెట్టింది.
హైదరాబాద్, మహబూబ్‌నగర్, బెంగళూరు, కొచ్చి, చెన్నై, కొడగు, విజయవాడ ప్రాంతాల నుంచి మొత్తం 400 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ఆమె ప్రకటించింది. బియ్యం, గోధుమ పిండి, రాగి పిండి, వంట నూనె, పప్పులు సహా 13 రకాల వంట సామగ్రిని మూడు నెలలకు సరిపడా ఒకేసారి పంపుతున్నట్టు తెలిపింది. అంతేకాదు, ఏడాదిపాటు ఆ కుటుంబాలకు అవసరమైన ప్రతి సాయాన్నీ, ఆర్థికంగా కూడా అందిస్తానని భరోసా ఇచ్చింది. ఈ సందర్భంగా రష్మిక భావోద్వేగంగా స్పందించింది. "చిన్న కరుణ కూడా ఒకరి జీవితాన్ని మార్చగలదు. అది పెద్దదే కానవసరం లేదు, మనమంతా చిన్న విషయంతోనే మొదలుపెడదాం. గత కొన్నేళ్లుగా నేను గడిపిన నిద్రలేని రాత్రులు, గాయాలు, కష్టాలు, కన్నీళ్లు అన్నింటికీ ఈ చిరునవ్వులే ప్రతిఫలం. ఇది వెలకట్టలేనిది" అని చెప్పింది. 'రణబాలి'లో తాను పోషించిన జయమ్మ పాత్రకూ, తనకూ ఉన్న పోలికల్లో ఈ గుణం కూడా ఒకటని రష్మిక చెప్పడం విశేషం. ఆమె విశాల హృదయాన్ని చూసి అభిమానులు గర్వపడుతుండగా, సినీ ప్రముఖులు, నెటిజన్లు "హ్యాట్సాఫ్" అంటూ అభినందనలు కురిపిస్తున్నారు. తెరపైనే కాదు, నిజ జీవితంలోనూ రష్మిక టాప్.

# 'అలియాస్ రుక్మిణి':

### "మా ఆవిడ చాలా స్ట్రిక్ట్ అండోయ్!"

టాలీవుడ్ హీరో నితిన్ మరో ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. నాని నిర్మాణంలో తెరకెక్కుతున్న సినిమాకు 'అలియాస్ రుక్మిణి' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'దండోరా' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న మురళీ కాంత్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ క్రమంలో చిత్రబృందం తాజాగా కథానాయిక పాత్రకు సంబంధించిన ఓ చిన్న వీడియోను విడుదల చేసింది. ఈ చిత్రంతో బాలీవుడ్ నటి ఆఫియా సయ్యద్ తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. వీడియోలో రుక్మిణి పాత్రను పరిచయం చేస్తూ, "మా ఆవిడ రుక్మిణి.. చాలా స్ట్రిక్ట్ అండోయ్!" అనే సంభాషణను వినిపించారు. ఈ ఒక్క డైలాగ్‌తోనే పాత్రపై ఆసక్తి రెట్టింపైంది. రుక్మిణి నిజంగానే అంత క్రమశిక్షణగల వ్యక్తా? నితిన్ పాత్రతో ఆమెకున్న అనుబంధం ఏమిటి? ఈ ఇద్దరి మధ్య కథ ఎలా సాగుతుంది? ఇలాంటి ప్రశ్నలు ఇప్పుడు ప్రేక్షకుల్లో మొదలయ్యాయి. వీటన్నింటికీ సమాధానం తెలియాలంటే సినిమా విడుదలయ్యే వరకు ఆగాల్సిందే. విభిన్న కథలతో ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్న నితిన్‌కు ఈ చిత్రం మరో కొత్త ప్రయత్నంగా నిలవనుంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన రావడంతో అంచనాలు పెరిగాయి. ఇప్పుడు పాత్రల పరిచయ వీడియోలతో చిత్రబృందం ప్రచార జోరును పెంచినట్టు కనిపిస్తోంది. 'అలియాస్ రుక్మిణి' డిసెంబర్ 4న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

